ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
మంగళవారం 21, మే 2024 16 పేజీలు



# పాలేరు ప్రజల రుణం తీర్చుకుంటా

-మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



16వ పేజీలో...





2వ పేజీలో...

# అభయ హస్తం కాదు.. భస్మాసుర హస్తమై కాటేస్తోంది

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
-ఖమ్మంలో ఎమ్మెల్సీ ఉప ఎన్నిక ప్రచారానికి హాజరు

2వ పేజీలో...

**ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త:**
రాష్ట్రంలో మోసపూరిత హామీలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని, అభయహస్తం అని చెప్పి ఇప్పుడు భస్మాసుర హస్తమై కాటేస్తోందని బీఆర్ఎస్ వర్కిగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. వరంగల్, ఖమ్మం, నల్గొండ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం ఖమ్మంలోని ఎస్బీఐటీలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలు, 420హామీలిచ్చి, అన్నింటిని అమలుచేయకుండా మోసం చేస్తుందన్నారు. ఒకటే సంవత్సరంలో రెండు లక్షల ఉద్యోగాలిస్తామని రేవంత్‌రెడ్డి చెప్పాడని, ఆర్నెళ్లు గడిచినా ఇప్పటి వరకు ఒక్క ఉద్యోగం ఇవ్వలేదన్నారు. జాబ్ క్యాలెండర్ ఇవ్వలేదని, పరీక్షలకు రుసుము లేకుండా చేస్తానని చెప్పిన రేవంత్, టెట్ ఫీజును రూ.400 నుంచి రూ.2వేలకు పెంచాడని విమర్శించారు. ఒక్క నోటిఫికేషన్ ఇవ్వకుండానే 30వేల ఉద్యోగాలిచ్చామని అబద్దాలు చెప్పకుంటున్నారని ఎద్దేవా చేశారు.

బీఆర్ఎస్ హయాంలో హైదరాబాద్‌కే పరిమితమైన ఐటీని, ఐటి హబ్‌ల ద్వారా ఖమ్మం, వరంగల్, నల్గొండ లాంటి ద్వితియశ్రేణి నగరాలకు విస్తరించామన్నారు. వరంగల్‌కు టెక్ మహీంద్రా లాంటి కంపెనీలను తీసుకువస్తే, రేవంత్‌రెడ్డి వచ్చిన తర్వాత టెక్ మహేంద్రా మూసేసుకుని పోయే పరిస్థితి వచ్చిందన్నారు. కొత్త పరిశ్రమలను తెచ్చే తెలివి కాదు, ఉన్న పరిశ్రమలను నిలుపుకునే శక్తి కూడా ఈ ప్రభుత్వానికి లేదన్నారు. నిరుద్యోగభృతి, నిరుద్యోగుల సమస్యల గురించి, ఈ ప్రాంతంలో రావాల్సిన పరిశ్రమల గురించి ప్రశ్నించే వ్యక్తి రాకేష్‌రెడ్డి అన్నారు.

బ్లాక్ మెయిల్ రాజకీయాలు, బూతు మాటలు మాట్లాడే వ్యక్తి కావాలా తేల్చుకోవాలన్నారు. గోల్డ్ మెడలిస్ట్, ఉన్నత విద్యావంతుడైన రాకేష్‌రెడ్డిని ఆశీర్వదించాలని కోరారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించే గొంతు శాసనమండలిలో ఉండాలన్నారు. బయ్యారం స్టీల్ ప్లాంట్, కాజీపేట కోచ్‌ఫ్యాక్టరీ ఇలా అనేక విషయాల్లో మాట తప్పిన బీజేపికి బుద్ది చెప్పాలన్నారు.



2వ పేజీలో...

# ఇండియా వైపు చూస్తున్న ప్రపంచ దేశాలు

**ఖమ్మం ప్రభాతవార్త:**
ప్రపంచ దేశాలు నేడు ఇండియా వైపు చూస్తున్నాయని, ఒకప్పుడు ఇండియా అంటే గిట్టనివారు కూడా నేడు ఇండియా సహాయం కోసం ఎదురుచూస్తున్నాయని అటువంటి భారతదేశంలో అన్ని వర్గాల ప్రజలకు సుసంపన్నమైన మోడీ పాలనే అందుకు ప్రధాన కారణమని మాజీ మంత్రి, బీజేపి మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి ఈటెల రాజేందర్ పేర్కొన్నారు. ఖమ్మంలోని సప్తపది ఫంక్షన్‌హాల్‌లో సోమవారం రాత్రి జరిగిన బిజేపి, టిడిపి, ఎమ్మార్పీస్, జనసేన ముఖ్య నేతల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. లౌకిక భారతదేశంలో కులాలకు, మతాలకు తావులేకుండా ప్రజారంజక పాలనను మోడీ ప్రభుత్వం

మోదీది
ప్రజారంజక పాలన
కులాలకు, మతాలకు
అతీతమైనది
మోదీ సర్కార్
పట్టభద్రుల ఎమ్మెల్సీ
ఎన్నికల్లో బీజేపీని
ఆదరించండి
ఖమ్మంలో జరిగిన
ఆత్మీయ సమ్మేళనంలో
ఈటల రాజేందర్



2వ పేజీలో...

లోక్‌సభ ఎన్నికల ఓట్ల లెక్కింపునకు

# అన్ని ఏర్పాట్లు పూర్తి

రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ విపి గౌతమ్

**ఖమ్మం,మే 20, ప్రభాతవార్త:**
లోక్‌సభ సాధారణ ఎన్నికల ఓట్ల లెక్కింపుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఖమ్మం

# ఛత్తీస్‌గఢ్‌లో ఘోర ప్రమాదం

బొలేరో పికప్ బోల్తా పడి 15 మంది గిరిజనులు మృతి



2 లో..



9 వ పేజీలో...

# పంట బీమాకు బయోమెట్రిక్ ప్రతిపాదన

# అభయహస్తంకాదు, భస్మాసుర హస్తమై కాటేస్తోంది

(మొదటి పేజీ తరువాయి..)

తొమ్మిదిన్నరేళ్ల ప్రతి రంగంలో తెలంగాణ రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపామని, దేశంలోనే అత్యధికంగా ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు చేసింది కేసీఆర్ ఫ్రభుత్వమేనని అన్నారు. అయినా బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క ఉద్యోగం ఇవ్వలేదని, పేపర్ లీక్ అయిందని సోషల్ మీడియాలో అడ్డగోలు ప్రచారం చేశారన్నారు. పనిమాత్రమే గీటురాయి అయితే వేల కోట్లతో ఖమ్మంలో అభివృద్ధి చేశామని, ఇక్కడ పదికి పది స్థానాలు బీఆర్ఎస్ గెలవాల్సిందన్నారు.



అయినా దురదృష్టవశాత్తూ ఓడిపోయామని, ఎంపీగా నామ గెలుస్తారన్న విశ్వాసం ఉందన్నారు. 2లక్షల ఉద్యోగాలు ఏమైందని గల్లా పట్టి అడగాలంటే రాకేష్‌రెడ్డికి అవకాశమియ్యాలన్నారు. అందరూ ఆలోచించాల్సింది వచ్చే ఎలక్షన్ గురించి కాదు, నెక్స్ట్ జనరేషన్ గురించి ఆలోచించే నాయకత్వాన్ని బలపరచాలని కోరారు. విద్యావంతుల నిర్లిప్తత, ఉదాసీనత సమాజానికి ప్రమాదకరమన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేష్‌రెడ్డి, ఎంపీలు వద్దిరాజు రవిచంద్ర, నామ నాగేశ్వరరావు, మాజీ మంత్రి పువ్వాడ అజయ్, ఎమ్మెల్సీ తాతా మధు, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, జెడ్పి చైర్మన్ లింగాల కమల్‌రాజ్, నేతలు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, ఆర్జేసి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఇండియా వైపు చూస్తున్న ప్రపంచ దేశాలు

(మొదటి పేజీ తరువాయి..)





అందించిందని అన్నారు. కరోనా కష్టకాలంలో మోడీ తీసుకున్న నిర్ణయాలు కోట్లాది మంది ప్రజలకు ప్రాణంపోశాయని, మన దేశంలో తయారైన కరోనా వ్యాక్సిన్ ప్రపంచ దేశాలకు దిగుమతిని చేసి ప్రపంచ దేశాల మన్ననలను చూరుగొన్న దేశంగా మన భారతదేశం అవతరించిందని తెలిపారు. అంతర్జాతీయ రహదారులు, విమానాయన, ఓడరేవులు, ఇలా చెప్పుకుంటే పోతే అన్ని రంగాల్లో ముందుకు దూసుకుపోతున్నామని తెలిపారు. ఎలక్ట్రికల్ రంగంలో ప్రపంచంలోనే రెండవ స్థానంలో ఉన్నామని అది మొదటి స్థానానికి చేరుకునే రోజులు కూడా దగ్గరలోనే ఉన్నాయన్నారు. పదేండ్ల బీజేపి పాలనలో ఏ ఒక్క వర్గానికో, మతానికో మోడీ సర్కార్ పనిచేయలేదని దేశ వ్యాప్తంగా అన్ని కులాలకు, మతాలకు జవాబుదారిగా పనిచేసిందని తెలిపారు. త్రిపుల్‌తలాక్ నుంచి ముస్లిం మహిళలకు ఒక విముక్తి లభించిందని వారు కోరుకున్న ఆశయాలకు ఆకాంక్షలకు అనుగుణంగా మోడీ ప్రభుత్వం సంస్కరణలు చేసిందన్నారు. జమ్మూకాశ్మీర్, 370ఆర్టికల్ వంటివి మోడీ ప్రభుత్వం ఒక చాలెంజ్‌గా తీసుకొని ప్రజల ఆమోదం మేరకు పాలన కొనసాగించారన్నారు. ఇప్పుడు జరిగే ఎన్నికల క్షేత్రంలో అన్ని వర్గాలు తిరిగి మోడి కావాలని కోరుకుంటున్నారని ఆ దిశగానే వారి ఆశీస్సులు ఓటు రూపంలో అందిస్తున్నారని వివరించారు. వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపి అభ్యర్థి ప్రేమేందర్‌రెడ్డికి అత్యదిక ఓట్లు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఖమ్మం బిజేపి ఎంపీ అభ్యర్ధి తాండ్ర వినోదరావు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు ప్రజా ఆమోదం పొందుతున్నాయని వారి ఆశీర్వచనాలతో తిరిగి మరోమారు మోడీ ప్రధానమంత్రి కాబోతున్నారని పేర్కొన్నారు. ఈ రంగంలో చూసిన బీజేపి తీసుకున్న నిర్ణయాలు అభివృద్ధి పథంగా కనిపిస్తున్నాయని విప్లవాత్మకమైన రంగాలను సైతం ముందుకు కొనసాగిస్తూ ప్రపంచ దేశాల మన్ననలను పొందుతున్నాయని అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఖమ్మం ఓటర్లు బీజేపిని అక్కున చేర్చుకున్నారని నాకు చూపిన ఆదరాభిమానాలే మరోసారి ఖమ్మం, వరంగల్, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో బిజేపి అభ్యర్థి ప్రేమేందర్‌రెడ్డిని అఖండ మెజార్టీతో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సభ అధ్యక్షులు జిల్లా పార్టీ అధ్యక్షులు గెల్లా సత్యనారాయణ, ఎమ్మెల్సీ జనార్ధన్‌రెడ్డి, బీజేపి నేతలు దేవకి వాసుదేవ్, డాక్టర్ శీలం పాపారావు, అల్లిక అంజయ్య, ఉప్పల శారధ, సత్యనారాయణ సింగ్, టిడిపి నేత హరిష్, ఎమ్మార్పీస్ నేతలు క్రాంతి, తూరగంటి అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

# లోక్‌సభ ఎన్నికల ఓట్ల లెక్కింపునకు అన్ని ఏర్పాట్లు పూర్తి

(మొదటి పేజీ తరువాయి..)



పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ అన్నారు. సోమవారం నూతన కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో నోడల్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులతో లోక్‌సభ ఎన్నికల ఓట్ల లెక్కింపు, ఎమ్మెల్సీ ఉప ఎన్నికల ఏర్పాట్లపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోక్‌సభ సాధారణ ఎన్నికల ఓట్ల లెక్కింపు సజావుగా జరిగేలా అన్ని చర్యలు తీసుకోవాలని అన్నారు. లెక్కింపు విధుల సిబ్బందికి ఈనెల 29న మొదటి విడత, జూన్ 2న రెండో విడత శిక్షణకు ఏర్పాట్లు చేయాలన్నారు. స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద తహాశీల్దార్లను బాధ్యులుగా పెట్టాలన్నారు. లెక్కింపు పిదప ఈవిఎం యంత్రాలను గోడౌన్‌కు తరలింపుకు డిజిటి వాహనాలు సిద్ధంగా ఉంచాలన్నారు. లెక్కింపు కేంద్రం వద్ద వెబ్ కాస్టింగ్, సిసి కెమెరాల ఏర్పాటు చేయాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ మధ్యాహ్నం 12.30గంటల లోపు పూర్తి అయ్యేలా కార్యచరణ చేయాలన్నారు. ఇవిఎం క్యారీయింగ్ స్టాఫ్ నియామకం చేయాలన్నారు. ఎమ్మెల్సీ ఉప ఎన్నిక నిమిత్తం 40లోకేషన్లలో 115 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు, అన్ని పోలింగ్ కేంద్రాల్లో కనీస మౌళిక సదుపాయాల కల్పన చేయాలన్నారు3. 40లోకేషన్లలో వైద్య శిబిరాల ఏర్పాటు చేయాలన్నారు. కావాల్సిన పోలింగ్ సిబ్బంది, సెక్టార్ అధికారులు, ఫ్లయింగ్ స్కాడ్ నియామకం చేసినట్లు, రూట్ మ్యాపులు సిద్ధం చేసినట్లు ఆయన తెలిపారు. ఈ నెల 21న మొదటి విడత, 26న రెండో విడత శిక్షణ కార్యక్రమాల ఏర్పాట్లు చేయాలన్నారు. పోలింగ్ ఉదయం 8గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు జరుగుతుందన్నారు. అధికారులు నియమ నిబంధనలు పాటిస్తూ ఏ దశలో ఎటువంటి తప్పిదాలకు ఆస్కారం ఇవ్వకుండా జీరో ఎర్రర్‌తో ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాలని కలెక్టర్ అన్నారు. ఈ సమీక్షలో అదనపు కలెక్టర్లు బి.సత్యప్రసాద్, డి.మధుసూదన్‌నాయక్, జిల్లా రెవిన్యూ అధికారిణి ఎం.రాజేశ్వరి, ఆర్డీవోలు గణేష్, రాజేందర్, జిల్లా ఉపాధికల్పన అధికారి శ్రీరామ్, జిల్లా వైద్యఆరోగ్య అధికారిణి డా.బి. మాలతి, జిల్లా పరిశ్రమల అధికారి అజయ్ కుమార్, పిఆర్ ఎస్ఇ చంద్రమౌళి, ఆర్డీవో ఆఫ్రీన్, సిద్దిఖీ, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ శ్రీలత, ఎల్డిఎం శ్రీనివాసరెడ్డి, డిపివో హరికిషన్, జిల్లా సంక్షేమ అధికారి రాంగోపాల్‌రెడ్డి, కలెక్టరేట్ ఏవో అరుణ, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు మదన్ గోపాల్, మీనన్, సత్యనారాయణ, రాంబాబు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఛత్తీస్‌గఢ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

## -బొలోరో పికప్ బోల్తా పడి 15 మంది గిరిజనులు మృతి

## -కవార్ధాలో ఘటన

## -25 మందికి పైగా గాయాలు

చర్ల, ప్రభాతవార్త :

ఛత్తీస్‌గఢ్‌లోని కవార్ధాలో సోమవారం మధ్యాహ్నం వేగంగా వెళ్తున్న బొలోరో పికప్ అదుపు తప్పి ఇరవై అడుగుల లోయలో పడి పల్టీ కొట్టింది. వాహనంలో ఉన్న 15 మంది అక్కడిక్కడే మృతిచెందగా .. మరో 25 మందికి పైగా గాయపడ్డారు. కుక్‌దూర్ పోలీసు స్టేషన్ పరిధిలోని బహ్‌పానీ గ్రామ సమీపంలో ఈ ప్రమాదం జరగింది. స్థానికలు తెలిపిన సమాచారం మేరకు .. ప్రజలంతా తునికాకులు తెంపుకుని తిరిగి వస్తున్నారు. ప్రమాద సమయంలో పికప్‌లో 40 మందికి పైగా ప్రయాణిస్తున్నారు. ప్రమాదాన్ని గమనించిన చుట్టుపక్కల వారు సమీప గ్రామాలకు సమాచారం అందించారు. ఘటనా విషయం తెలుసుకున్న గ్రామస్తులు సంఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులకు సహాయం చేశారు. బొలెరో వాహనంలో ఉన్న వారంతా పికప్‌లో సెమ్హార గ్రామం నుంచి బయలు దేరినట్లు చెబుతున్నాయి. పనులు ముగించుకుని మధ్యాహ్నం రెండు గంటల సమయంలో గ్రామానికి తిరుగు ప్రయాణం అయ్యారు. ఈ క్రమంలో ప్రమాదం చోటుచేసుకుంది. దీనికి ముందు ఆదివారం రాత్రి కొత్వాలి ప్రాంతంలోని సింగన్‌పురం గ్రామసమీపంలో అదే ట్రక్కుతో మూడు పోలీసు వాహనాలు ప్రమాదానికి గురయ్యాయి. ఈ ఘటనలో ఓ కానిస్టేబుల్ అక్కడిక్కడే మృతిచెందగా, డ్రైవర్‌తో సహా నలుగురు పోలీసులు గాయపడ్డారు. ఘటనా ప్రాంతానికి పోలీసులు చేరుకుని ప్రమాద ఘటనా వివరాలు తెలుసుకుని క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించేందుకు అంబులెన్స్ సహాయంతో సమీపంలోని వైద్యశాలకు తరలించారు. ప్రమాదం విషయాన్ని తెలుసుకున్న ఛత్తీస్‌ఘడ్ డిప్యూటీ సీఎం సావో విచారం వ్యక్తం చేసి గాయాలైన వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు.

# స్ప్రింగ్‌లీఫ్, టెండర్‌రూట్స్ పాఠశాలల సమ్మర్ క్యాంప్ ముగింపు వేడుకలు

ఖమ్మం విద్యావిభాగం, మే 20, ప్రభాతవార్త:



ప్రతి యేటా తమ విద్యాసంస్థల్లో నిర్వహించే వేసవికాల శిక్షణ తరగతులు ఈ సంవత్సరం కూడా చిన్నారులు ఆహ్లాదకరంగా,ఆనందంగా పూర్తి చేసుకున్నారని హార్వెస్ట్ గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థల యాజమాన్యం ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక పార్క్ స్ట్రీట్ నందు సోమవారం జరిగిన సమ్మర్ క్యాంప్ ముగింపు వేడుకలకు హార్వెస్ట్ గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థల చైర్మన్ డా.వై.నాగమణి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్ప్రింగ్ లీఫ్, టెంటర్‌రూట్స్‌లలో ఏర్పాటు చేసిన సమ్మర్ క్యాంప్ చిన్నారులకు మంచి ఉపయోగాన్ని చేకూర్చిందన్నారు. వేసవిలో టీవిలకు, సెల్‌ఫోన్‌లకు సమయాన్ని కేటాయించకుండా పిల్లలకు ఉపయోగపడే స్కేటింగ్, సంగీతం, చేతివ్రాత, డాన్సులు, పాటలు ఈత మొదలగు విషయాలు నేర్చుకోవడం తమ భవిష్యత్ చదువులకు ఎంతో ఉపయోగకరమన్నారు. అనంతరం హార్వెస్ట్ గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థల కరస్పాండెంట్ పి.రవిమారుత్, ప్రిన్సిపల్ ఆర్.పార్వతిరెడ్డిలు మాట్లాడుతూ వేసవి సెలవుల్లో పిల్లలు చదువుకు, ఆటపాటలకు దూరం కాకుండా తమ ఆధ్వర్యంలో స్ప్రింగ్ లీఫ్ స్కూల్‌లో స్విమ్మింగ్ పూల్, స్కేటింగ్ రింగ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఏప్రిల్ 25 నుండి మే 20వ వరకు వేసవి శిక్షణ శిభిరాన్ని నిర్వహించినట్లు వారు తెలిపారు. సుమారు 200 మంది చిన్నారులు ఈ సమ్మర్‌క్యాంపుకు హాజరయ్యారన్నారు. సోమవారం ఏర్పాటు చేసిన ముగింపు వేడుకల్లో చిన్నారలు నెలరోజులపాటు నేర్చుకున్న పలు అంశాలను ప్రదర్శించారు. చిన్నారుల సంగీతం పాటలు,డాన్సులు, యోగా చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో స్ప్రింగ్ లీఫ్ పాఠశాల సిబ్బంది, టెండర్ రూట్స్ సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# లారీ ఢీ కొట్టిన ఘటనలో వ్యక్తి దుర్మరణం





**దమ్మపేట రూరల్, ప్రభాతవార్త :**
స్థానిక మండల పరిదిలోని గట్టుగూడెం సమీపంలో సోమవారం ఉదయం లారీ ఢీ కొట్టిన ఘటనలో వ్యక్తి దుర్మరణం పాలైన ఘటన చోటుచేసుకుంది. స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గట్టుగూడెం గ్రామానికి చెందిన దుగ్గిరాల సత్యనారాయణ (50) అనే వ్యక్తి గున్నేపల్లి లో ఓ ప్రైవేట్ కార్యక్రమానికి వెళ్ళి తిరిగి వస్తూ గట్టుగూడెం సమీపంలో మెట్ట వద్ద ఉన్న తన నివాసానికి ద్విచక్రవాహనం పై వస్తున్నాడు. ఇంతలో సత్తుపల్లి వైపుగా వెళుతున్న రాజమండ్రికి చెందిన 16 చక్రాల బొగ్గు వాహనం ఢీ కొట్టడంతో సత్యనారాయణ అక్కడికక్కడే మృతి చెందాడు. కాగా మృతునికి తల్లి , ఒక కూతురు ఉన్నట్లు సమాచారం. భార్య గతంలోనే మరణించినట్లు స్థానికులు తెలిపారు. స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో స్థానిక యస్సై సాయికిషోర్ రెడ్డి కేసునమోదు చేసుకొని ధర్యాప్తు చేస్తున్నారు.

## ఇద్దరు మావోయిస్టు పార్టీ కమిటీ సభ్యులు

# గ్రామ కమిటీ ఇంచార్జి లొంగుబాటు

### - వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు



**కొత్తగూడెం క్రైం, మే 20 - ప్రభాతవార్త:**
నిషేదిత సీపీఐ మావోయిస్టు పార్టీకి చెందిన ఇద్దరు ఏరియా కమిటీ సభ్యులు, ఒక గ్రామ కమిటీ ఇంచార్జి పోలీసులు ఎదుట లొంగిపోయారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు వివరాలను వెల్లడించారు. ఏటూరు నాగారం - మహదేవ్ పూర్ ఏరియా కమిటీ సభ్యుడు కిష్టారం పీఎస్ నిమ్మలగూడెంకు చెందిన కోవాసి గంగా అలియాస్ మహేష్ అలియాస్ జనార్ధన్, అదే ఏరియాకు చెందిన సోడి ఉంగ అలియాస్ ఝాన్సి (భర్త మహేష్)లతో పాటు ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం సుక్మా జిల్లా కిష్టారం పీఎస్ పుట్టపాడుకు చెందిన కలుమ బుద్ర అనే ముగ్గురు సీఆర్‌పీఎఫ్ 81 బెటాలియన్ 141 బెటాలియన్, జిల్లా పోలీసుల ఎదుట లొంగిపోయారు. కోవాసి గంగ అలియాస్ మహేష్ 2009 సంవత్సరంలో మావోయిస్టు పార్టీ పట్ల ఆకర్షితుడై ఏటూరు నాగారం - మహదేవ్‌పూర్ ఏరియా కమిటీ మిలీషియా సభ్యుడిగా ఏరి 2015లో ఏసీఎంగా పదోన్నతి పొందాడు. ప్రస్తుతం మావోయిస్టు పార్టీ పద్దతుల పట్ల విరక్తి చెంది లొంగిపోవాలని నిర్ణయించుకొని వివాహం చేసుకోవడం జరిగింది. మావోయిస్టు పార్టీ పద్దతులు నచ్చక మెరుగైన జీవితాన్ని గడపటానికి తన భర్తతో కలిసి పోలీసుల ఎదుట లొంగిపోవడం జరిగింది. కలమ బుద్ర తన చిన్న వయస్సులోనే అనగా 2002లో నిషేదిత మావోయిస్టు పార్టీలో మిలీషియా సభ్యుడిగా చేరి ఒక సంవత్సరం తర్వాత చైతన్య నాట్య మండలిలో పది సంవత్సరాలు పాటు కళాకారుడిగా, గాయకుడిగా పనిచేశాడు. ప్రస్తుతం పుట్టపాడు గ్రామం డీఏకేఎంఎస్ అధ్యక్షుడిగా పనిచేస్తున్నాడు. గత కొంతకాలంగా నిషేదిత సీపీఐ మావోయిస్టు ఆదివాసీ ప్రజలలో ఆదరణ నమ్మకం కోల్పోయి ఛత్తీస్‌గఢ్ రాష్ట్రానికి ఆదివాసీ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, ఈ విషయాలన్నింటినీ ఆలోచించి ఈ ముగ్గురు పార్టీని వీడి పోలీసుల ఎదుట లొంగిపోయారని అన్నారు. మావోయిస్టు పార్టీ నాయకుల వేదింపులు భరించలేక చాలా మంది దళసభ్యులు లొంగిపోవడానికి సిద్దంగా ఉన్నారు. జిల్లా పోలీసులు ఏర్పాటు చేసిన ఆపరేషన్ చేయూత కార్యక్రమం ద్వారా కౌన్సిలింగ్‌కు హాజరయ్యారని కుటుంబ సభ్యులు, మావోయిస్టు పార్టీలో పనిచేస్తున్న వారిని బయటకు తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నారు. ఈ కార్యక్రమం మంచి సత్ఫలితాలు ఇస్తుంది. ఈ కార్యక్రమంలో భద్రాచలంఏఎస్పీ పరితోష్







పోలీసుల ఎదుట లొంగిపోవడం జరిగింది. సోడి ఉంగ అలియాస్ ఝాన్సీ 2019లో నిషేదిత మావోయిస్టుపార్టీ ఏటూరు నాగారం - మహదేవ్‌పూర్ ఏరియా కమిటీలో దళ సభ్యురాలిగా చేరి అదే కమిటీకి సభ్యుడిగా పనిచేస్తున్న కోవాసి గంగ అలియాస్ మహేష్‌ను మాత్రమే పరిమితమైంది. కాలం చెల్లిన సిద్దాంతాలతో పాటుగా కమిటీలను ఏర్పాటు చేసి బలవంతపు వసూళ్లే లక్ష్యంగా పనిచేస్తున్న ఏజెన్సీ ప్రాంత అభివృద్దిని అడ్డుకుంటున్నారు. ఏజెన్సీ ప్రాంతం అభివృద్ధి చెంది తమకు మనుగడ ఉండదని భావించి అమాయకపు పంకజ్, 141 సీఆర్‌పీఎఫ్ బెటాలియన్ అడిషనల్ కమాండెంట్ కమల్ వీర్ యాదవ్, 81 బెటాలియన్ అడిషనల్ కమాండెంట్ కన్వార్, చర్ల సీఐ రాజువర్మ, ఎస్సై టీవీఆర్ సూరి పాల్గొన్నారు.

## శ్రీ నృసింహ స్వామి జయంతి ఉత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలి

**వలిగొండ ప్రభాతవార్త:**
మండలంలోని వెంకటాపురం గ్రామంలోని మత్స్యగిరి లక్ష్మినరసింహ స్వామి దేవస్థానంలో ఈనెల 22న శ్రీ నృసింహస్వామి జయంతి సందర్భంగా ఆలయంలో ఉదయం 8 గంటలకు 108 కలశాలతో అభిషేకం, 10 గంటలకు స్వామి కళ్యాణం, 11 గంటలకు లక్షపుష్పార్చన, మధ్యాహ్నం 12 గంటలకు పల్లకి ఊరేగింపు సేవ అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతున్నందున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి సేవలో పాల్గొనాలని ఆయల కార్యనిర్వాహణ అధికారి ఎస్.మోహన్‌బాబు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

# నేరాలు-దారుణాలు

## పిడుగుపాటుకు దుక్కిటెద్దు ఆవు మృతి



**కల్లూరు, మే 20, ప్రభాతవార్త**
మండల పరిధిలోని పెద్దకోరుకొండి గ్రామానికి చెందిన వినుకొండ దానియేలు అనే పేద రైతు, వ్యవసాయం నిమిత్తం, దుక్కి నిమిత్తం సుమారు రూ. 80 వేలు విలువ చేసే ఎద్దును గత పది రోజుల క్రితం కొనుగోలు చేశాడు. ఆదివారం కురిసిన అకాల వర్షం వలన వెన్నవల్లి రోడ్డులో గల బావన్న నారాయణ మామిడి తోటలో విగతజీవిగా పడి ఉండటం చూసి రైతు దానియేలు కళ్ళు తిరిగి పడిపోయాడు. విషయం తెలుసుకున్న గ్రామస్థులు ఎద్దు వద్దకు వచ్చి పరిశీలించారు. ప్రభుత్వమే రైతుకు న్యాయం చేయాలని ఆవేదన బాధితుడు వాపోతున్నాడు. ఇదిలా ఉండగా రావికంపాడు గ్రామానికి చెందిన మరో వ్యక్తి ఆవు కూడా పిడుగుపాటుకు మృతిచెందిందు.

## విద్యుదాఘాతంతో ఆవు మృతి



**చంద్రుగొండ, మే 20 - ప్రభాతవార్త:**
మండలంలోని గుర్రాయిగూడెం గ్రామంలో కాక కృష్ణయ్యకు చెందిన ఆవు సోమవారం విద్యుదాఘతానికి గురై మృత్యువాత పడింది. బాధితుడి కథనం ప్రకారం... రోజులాగే సోమవారం చేల వద్ద మేతకు ఆవును వది లారు. గ్రామ శివారులో ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందింది. ఆవు విలువ రూ.70 వేలు ఉంటుందని, ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు వేడుకుంటున్నాడు.

## విద్యుత్‌ఘాతంతో దుక్కిటెద్దు మృతి



**జూలూరుపాడు, మే 20 - ప్రభాతవార్త:**
మండల పరిధిలోని కొమ్ముగూడెం గ్రామంలో భూక్యా బాబూలాల్ అనే రైతుకు చెందిన దుక్కిటెద్దు విద్యుత్‌ఘాతంతో మృతి చెందింది. గ్రామం సమీపంలో పంట పొలాల్లో గాలివాన కారణంగా విద్యుత్ తీగె కింద పడింది. మేత కోసం అటువైపు వెళ్లిన మూగజీవి ప్రమాదశాత్తు తెగిపడిన కరెంట్ తీగె తగలడంతో అక్కడికక్కడే మృతి చెందింది. మృతి చెందిన దుక్కిటెద్దు విలువ సుమారు లక్షన్నర ఉంటుందని రైతు తెలిపాడు. విద్యుత్‌శాఖ ఇంజనీర్ సతీష్, పశువైద్యాధికారి బద్దులాల్, ఆ శాఖ సిబ్బంది సంఘటనా స్థలాన్ని పరిశీలించి విచారణ చేపట్టారు.




## వాసవి క్లబ్ గ్రేటర్, వనిత వాసవి క్లబ్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



బూర్గంపహాడ్ మండలంలోని సారపాకలో గల వాసవి ఫంక్షన్‌హాల్ నందు సారపాక వసవి క్లబ్ గ్రేటర్, వనిత వాసవి క్లబ్‌ల నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం జరిగింది. వాసవిక్లబ్ వీ106ఏ గవర్నర్ గుమ్మడివెల్లి శ్రీనివాసరావు హాజరై సభ్యులచే, ప్రెసిడెంట్, సెక్రటరి, ట్రెజరర్‌ల చేత ప్రమాణ స్వీకారం జరిపించారు. ముఖ్య అతిథిగా దోసపాటి వెంకటేశ్వరరావు హాజరయ్యారు. అదేవిధంగా వాసవి క్లబ్ గ్రేటర్ ప్రెసిడెంట్‌గా పచ్చిపులుసు మనోజ్‌కుమార్, సెక్రటరి కంటల రాజేష్, ట్రెజరర్, శిఖాకొల్లి పవన్‌కుమార్, వాసవి వనిత క్లబ్ ప్రెసిడెంట్ సెక్రటరి ఊటుకూరు స్వరూపరాణి, సెక్రటరి పాలెపు హిమబిందు, ట్రెజరర్ ఆలపాటి హిమజలు ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం నూతన కార్యవర్గం చేత అమ్మకు వందనం, క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న స్వరాజ్యలక్ష్మి అనే మహిళకు రూ.25,816లు, పాల్వంచ చలవాది ప్రకాష్ ట్రస్ట్ నుంచి రూ.8వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సెక్రటరి గోల నరసింహారావు, ప్రోగ్రాం కో.ఆర్డినేటర్ ధర మల్లికార్జునరావు, ఆర్‌సీ విశ్వనాథ్ గుప్తా, రేపాల శ్రీనివాసరావు, పచ్చిపులుసు వెంకట సుబ్బారావు, భూమా వెంకట చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థిని కలిసిన ప్రకాష్‌రెడ్డి

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



ఖమ్మం, నల్గొండ, వరంగల్ పట్టభద్రుల గ్రాడ్యుయేట్ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డిని సోమవారం బూర్గంపహాడ్ మండల బీఆర్ఎస్ పార్టీ యువనేత పాలం ప్రకాష్‌రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. భద్రాద్రికొత్తగూడెంలో జరిగిన ఓ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్సీ అభ్యర్ధిని ప్రకాష్‌రెడ్డి కలిశారు. రాకేష్‌రెడ్డి గెలవడానికి పట్టభద్రులను ఉత్తేజపరిచి శక్తివంచన పనిచేస్తానన్నారు.

## గిరిజన గురుకుల మహిళా డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి

**-టీపీసీసీ ఎస్టీ సెల్ స్టేట్ కో.ఆర్డినేటర్ తెల్లం నరేష్**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



భద్రాచలం కేంద్రంగా గిరిజన గురుకుల మహిళా డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర కో.ఆర్డినేటర్ తెల్లం నరేష్ ప్రభుత్వ అధికారులకు సోమవారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. దుమ్ముగూడెం మండలం సీతానగరం గ్రామానికి చెందిన తెల్లం నరేష్ ఒక ప్రకటనలో తెలుపుతూ .. ఇంటర్‌లో విద్యనభ్యసించేందుకు గిరిజన గురుకుల మహిళా కళాశాల ఉందని, అనంతరం డిగ్రీ చదువుకునేందుకు డిగ్రీ గురుకుల కళాశాల లేకపోవడంతో సుదూర ప్రాంతాలకు వెళ్ళి చదువుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని, దాని వల్ల ఆర్థిక భారం పెరిగి ఏజెన్సీలోని గిరిజనులు ఉన్నత చదువులు అభ్యసించలేకపోతున్నారని ఆయన వాపోయారు. పిల్లలు తమ చదువులను ఆపేసి వ్యవసాయ కూలీలుగా మారే దుస్థితి ఏర్పడిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు, అధికారులు ఈ సమస్యను దృష్టిలో పెట్టుకుని భద్రాచలంలో మహిళా గిరిజన గురుకుల డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాల్సిందిగా ఆయన డిమాండ్ చేశారు.

# పదవి ప్రజాసేవా కోసం .. ఉపాధి పని కుటుంబ పోషణ కోసం

**-ఉపాధి పనులు చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్న దుమ్ముగూడెం మాజీ సర్పంచ్**

**-ఏజెన్సీలోని ఎంతోమంది ప్రజాప్రతినిధులు ప్రజా సేవకు ముందుకు**

**-పలువురికి ఆదర్శంగా నిలుస్తున్న దుమ్ముగూడెం మాజీ సర్పంచ్ మడి రాజేష్**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

ప్రజాస్వామ్యంలో ప్రజాప్రతినిధిగా గెలుపొంది ఎంతోమంది ఏజెన్సీలోని ప్రజా సేవ కోసం పదవిలోకి వచ్చి పదవి చేస్తుండగా తమ కుటుంబ పోషణ కోసం వ్యవసాయం, కూలీ పని, ఉపాధి పనులు చేస్తూ జీవిస్తున్నారు. ఆ కోవకు చెందిన వాడే దుమ్ముగూడెం మాజీ సర్పంచ్ మడి రాజేష్. గత గ్రామపంచాయతీ ఎన్నికల్లో సీపీయం పార్టీ తరుపున దుమ్ముగూడెం సర్పంచ్‌గా ఎన్నికై ఐదేండ్ల పాటు సర్పంచ్‌గా కొనసాగి తన పదవి కాలం పూర్తి అయిన తరువాత ఉపాధి పనులు చేస్తూ ప్రభాతవార్తకు కనపడ్డాడు. దీంతో ప్రభాతవార్త ఆయనను పలకరించగా ప్రజా సేవ కోసం సర్పంచ్ పదవిని చేపట్టానని, ఎప్పటిలాగానే తమ కుటుంబ పోషణ కోసం ఉపాధి పనులు



చేస్తున్నానని తెలిపాడు. ఏజెన్సీలోని ఎంతో మంది ప్రజాప్రతినిధులు ధనార్జనే ధ్యేయంగా కాకుండా ప్రజా సేవ చేస్తూ తమ కుటుంబ పోషణ కోసం వ్యవసాయ కూలీలుగా వ్యవసాయ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. మైదాన ప్రాంతంలోని ప్రజాప్రతినిధులతో పోలిస్తే ఏజెన్సీలో ఐదేండ్ల పాటు పదవికాలం చేసి పదవి కాలం పూర్తి అయిన తరువాత ఎంతోమంది ప్రజాప్రతినిధులు, వ్యవసాయ పనులు చేస్తూ మైదాన ప్రాంతంలోని వారికి భిన్నంగా జీవనం సాగిస్తుంటారు. లక్షలు వెచ్చించి ప్రజాప్రతినిధిగా గెలవాలని ఆశించే ప్రజాప్రతినిధులు నేటి కాలంలో ఉండగా .. అందుకు భిన్నంగా ఏజెన్సీలోని ప్రజాప్రతినిధుల పరిస్థితి ఉంది. చిన్నవయస్సులోనే తండ్రిని కోల్పోయిన దుమ్ముగూడెం మాజీ సర్పంచ్ మడి రాజేష్ డిగ్రీ వరకు చదువుకుని తన కుటుంబ పోషణ కోసం తల్లికి అండగా ఉంటూ పలు దుకాణాల్లో పని చేసేవాడు. గత సర్పంచ్ ఎన్నికల్లో సీపీయం పార్టీ విద్యావంతుడైన మడి రాజేష్‌ను తమ పార్టీ తరుపున దుమ్ముగూడెం గ్రామపంచాయతీ సర్పంచ్‌గా పోటీలో నిలబెట్టింది. ప్రజలు అతన్ని ఆదరించి సర్పంచ్‌గా గెలిపించుకున్నారు. ఒకప్పుడు ఎంతో ప్రసిద్ధిగాంచిన దుమ్ముగూడెం గ్రామపంచాయతీ సర్పంచ్‌లుగా అనేకమంది రాజకీయ యోధులు, కురువృద్ధులు ఆ పదవిని చేపట్టి ఒకప్పుడు మేజర్ గ్రామపంచాయతీగా ఉన్న దుమ్ముగూడెంకు వన్నె తెచ్చారు. యువకుడైన రాజేష్ సర్పంచ్‌గా ఎన్నికైన తరువాత గ్రామపంచాయతీల్లో పలు అభివృద్ధి పనులు చేపట్టి అందరి మన్ననలు పొందాడు. ఒక పక్క పంచాయతీ పదవి చేస్తుండగానే కుటుంబపోషణ కోసం శ్రమనే నమ్ముకుని కుటుంబానికి అండగా నిలిచాడు.

**-పార్టీ అవకాశం ఇస్తే మళ్ళీ పోటీలో నిలపడతా ...**

వచ్చే గ్రామపంచాయతీ ఎన్నికల్లో సీపీయం పార్టీ మరొకసారి దుమ్ముగూడెం గ్రామపంచాయతీ అభ్యర్ధిగా తనకు అవకాశం కల్పిస్తే ఎన్నికల పోటీలో నిలబడతానని ఆయన ప్రభాతవార్తకు తెలిపారు. ప్రజల ఆశీస్సులు మిండుగా ఉన్నాయని ప్రజలకు తాను సర్పంచ్‌గా పనిచేసిన ఐదు సంవత్సరాల పదవికాలంలో ఎన్నో మంచి పనులు చేపట్టానని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశాడు. ఎంతోమందికి ఆదర్శంగా నిలుస్తూ పదవి అంటే ధనార్జనే కాకుండా ప్రజలకు సేవ చేసి ప్రజల మన్ననలు పొందదానికి ఇదొక గొప్ప అవకాశం అని ఆయన ఈ సందర్భంగా ప్రభాతవార్తకు తెలిపాడు. ఏదిఏమైనా నేటి కాలంలో లక్షలు వెచ్చించి ప్రజాప్రతినిధులుగా పదవి పొందాలని ఆశించే వారికి భిన్నంగా ఏజెన్సీలోని పలువురు ప్రజాప్రతినిధులు ప్రజాసేవలో నిమగ్నమై మంచి పేరును సంపాదించుకోవడం ఆదర్శనీయం.

## పట్టుదల కృషి విజయాన్ని సాధిస్తాయి

**-భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

యువత పట్టుదల కృషి కనపరిస్తే తాము అనుకున్న విజయాలు సాధించవచ్చునని, జీవితంలో తమ లక్ష్యాన్ని చేరవచ్చునని భద్రాచలం శాసనసభ్యుడు డా.తెల్లం వెంకట్రావు అన్నారు. కొమరం భీం క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ పోటీలు దుమ్ముగూడెం మండలం గోవిందాపురం గ్రామంలో సోమవారం జరిగాయి. ఫైనల్‌కు చేరిన చిన్నబండిరేవు, డీ.కొత్తూరు గ్రామాల మధ్య మ్యాచ్ కొనసాగగా .. చిన్నబండిరేవు క్రికెట్ టీం ప్రథమ స్థానంలో నిలిచింది. రెండవ స్థానాన్ని డీ.కొత్తూరు. మూడవ స్థానాన్ని దేవరపల్లి, నాలుగవ స్థానాన్ని పెద్దబండిరేవు టీంలు కైవసం చేసుకున్నాయి. విజేతలకు బహుమతుల ప్రధాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ... యువకులు విద్య, క్రీడల్లో రాణించాలని, తమ లక్ష్యాలను చేరుకోవాలని, క్రీడలు మానసిక ఉల్లాసాన్ని, స్నేహ భావాన్ని పెంపొందిస్తాయని, ప్రతి ఒక్కరూ పట్టుదలతో తమ విజయాలను సాధించాలని ఈ సందర్భంగా ఈయన క్రీడాకారులకు తెలిపారు. అనంతరం విజేతలకు బహుమతుల ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు తెల్లం హరికృష్ణ, నక్కా కృష్ణ, ఎంపీపీ రేసులక్ష్మి, జడ్పీటీసీ తెల్లం సీతమ్మ, ఎంపీటీసీ తెల్లం భీమరాజు, మాజీ సర్పంచ్ తెల్లం వరలక్ష్మి, కొమరం భీమ్ క్రికెట్ మేనేజ్‌మెంట్ సభ్యులు జానకిరామ్, శ్రీధర్, బెనర్జీ, సత్యనారాయణ, నగేష్, సందీప్, అరవింద్, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.



## రక్తదానం ప్రాణదానంతో సమానం

**-రెడ్‌క్రాస్ జిల్లా కో.ఆర్డినేటర్ డా.ఎస్.ఎల్.కాంతారావు**

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



సినీ హీరో జూనియర్ ఎన్‌టీఆర్ జన్మదినం సందర్భంగా సోమవారం పట్టణంలోని అభిమానులు తలసేమియా, సికిల్‌సెట్ అనీమియా వ్యాధితో బాధపడుతున్న వారి కోసం రెడ్‌క్రాస్ బ్లడ్ బ్యాంకు నందు ఐదుగురు రక్తదానం చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా రెడ్‌క్రాస్ జిల్లా కో.ఆర్డినేటర్ డా.ఎస్.ఎల్.కాంతారావు మాట్లాడుతూ .. రక్తదానం, ప్రాణదానంతో సమానమని అన్నారు. రక్తదాలను శాలువాతో సన్మానించారు. తలసేమియా వ్యాధితో బాధపడుతున్న వారు ప్రతి 15 రోజులకు ఒకసారి రక్తం ఎక్కించుకోవాల్సిన పరిస్థితి ఉందని అన్నారు. ఆరోగ్యంగా ఉన్న యువత విద్యార్థులు స్వచ్ఛందంగా రక్తదానం చేయడానికి ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ మెడికల్ ఆఫీసర్ డా.ఏ.చంద్రప్రసాద్, రెడ్‌క్రాస్ స్టేట్ ఈసీ మెంబర్ సూర్యనారాయణ, మదర్‌థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు కొప్పుల మురళి, జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు ఏర్పుల వెంకన్న, సతీష్, రవి, కృష్ణ, మహేష్, కిరణ్, శ్రీను, గురవయ్య, బ్లడ్ బ్యాంకు టెక్నీషియన్స్ ఆదినారాయణ, రవికుమార్, పార్థసారథి, తదితరులు పాల్గొన్నారు.

## డాక్టరేట్ గ్రహీత మహిళకు ఎమ్మెల్యే సన్మానం




*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*
భద్రాచలం పట్టణంలోని బీఈడీ కళాశాలలో లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్ విభాగంలో పనిచేస్తున్న ఆదివాసీ మహిళ కుంజా బేబీ డాక్టరేట్ పొందింది. ఈ సందర్భంగా ఆమెను పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్థానిక శాసనసభ్యుడు డా.తెల్లం వెంకట్రావు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రత్నం రమాకాంత్, చింతాడి రామకృష్ణ, జస్టి గంగాభారతి, పిట్టల లక్ష్మీకాంతం, కేతినేని లలిత, మాజీ ఎంపీటీసీలు మానె కమల, కొర్సా జ్యోతి, ఒగ్గే అనురాధ, సీత, రసూల్ బీ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో హరే కృష్ణ హరే రామ నామార్చన



*రాజాపేట ప్రభాతవార్త:*
గీతా జయంతి ఉత్సవాలు జరిపిన ఏకైక మందిరం, కోరిన కోర్కెలు తీర్చే అతి పురాతన మహిమాన్విత శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో సోమవారం రాత్రి భజన, శతకోటి హరే రామ నామ జప యజ్ఞం కార్యక్రమంలో భాగంగా సామూహిక నామస్మరణ ఉత్సాహంగా సాగింది. సామూహికంగా అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. శ్రీ యతివర



భావానంద విశ్వనాథ సద్గురువుల అనుగ్రహంతో శ్రీ పాండురంగాశ్రమము సంకల్పించిన శతకోటి హరే రామ నామ జప యజ్ఞంలో భాగంగా అదరాసు పల్లి శ్రీధర శర్మ పర్యవేక్షణలో రాజాపేట శాఖ అధ్యక్షులు నంగునూరు రాజు ఆధ్వర్యంలో చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ సమక్షంలో భజన జరిగింది. గంటసేపు జరుగగా ఈ కార్యక్రమంలో పిల్లలు, పెద్దలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులకు ఆశీర్వచనం చేశారు. ఈ కార్యక్రమంలో నంగునూరు సోమయ్య, నంగునూరు రాజు, బుడమ సత్యనారాయణ, కాసోజు బ్రహ్మాచారి, రావి శంకర్, నాల్ల శేఖర్ పద్మ, ఆడెపు శేఖర్, వినయ్, సాయికిరణ్, శ్రీ వెంకటేశ్వర స్వామివారి ఆయల(మఠం) అర్చక స్వాములు రామేశ్వర్ దాస్ మహంత్, కటకం లక్ష్మణ్, కటకం ప్రణవి, చిన్నం చంద్రశేఖర్, చామకూర అరుణ, అమృత, శ్రీవాణి మణెమ్మ, అబ్బోజు రాధమ్మ, ఊట్కూరు మాధవి, మెరుగు ఆనందం, భద్రయ్య, కౌశిక్, భూమిక, కనిష్క భోగ లత, నారిశక్తి మహిళలు తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో ప్రతిష్ట మూర్తులకు మంగళహారతి సమర్పించారు. భక్తులకు ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలను అందజేశారు. సిద్దిపేటకు చెందిన దాత గట్టు సదానందం పద్మావతి పుణ్య దంపతులు కిరణ్, స్వాతి కుటుంబ సభ్యులు ప్రసాద దాత ప్రసాదం అందజేశారు. అర్చకులు అష్టోత్తర పూజలు చేయగా ఆలయ నిర్వాహకులు కృతజ్ఞతలు చెప్పారు. వచ్చేవారం ఎడ్ల బాలలక్ష్మి, డాక్టర్ పుసునాల శివహరి, రమణలు ప్రసాదం అందజేయనున్నట్లు ప్రకటించారు.

## ఘనంగా జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన వేడుకలు



*చింతకాని, మే 20, ప్రభాతవార్త :*
మండల పరిధిలో తిరుమలపురం గ్రామానికి చెందిన జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు ఎన్టీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా జూనియర్ ఎన్టీఆర్ అభిమాని మాట్లాడుతూ తాతను మించిన తనయుడుగా పేరు పొందిన జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన వేడుకలను మా గ్రామంలో అభిమానులు అంత కలిసి అంగరంగ వైభవంగా డీజే సాంగులతో సంబరాలతో కేక్ కట్ చేయడం జరిగిందన్నారు అనంతరం సెంట్ థెరిసా ఆశ్రమంలో ఉన్న మానసిక వికలాంగులకు నిత్యవసర వస్తువులు సరుకులు పంపిణీ చేసి వారి యొక్క అభిమానాన్ని చాటుకున్నారు జూనియర్ ఎన్టీఆర్ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని అభిమానులు కోరుకున్నారు ఈ కార్యక్రమంలో జూనియర్ ఎన్టీఆర్ అభిమాన సంఘం తిరలపురం....

## ఆంగ్ల సాహిత్యంలో బోళ్ల మాధవికి డాక్టరేట్

*బోనకల్, మే 20, ప్రభాతవార్త*



మండలంలోని ముష్టికుంట్ల గ్రామానికి చెందిన బోళ్ల ప్రసాదరావు కుమార్తె బోళ్ల మాధవి ఇటీవల డాక్టరేట్ పొందింది. మాధవి సంగారెడ్డిలోని బుధేరా మహిళ గురుకుల డిగ్రీ కళాశాల అధ్యాపకురాలిగా విధులు నిర్వహిస్తూ ఉస్మానియా విశ్వవిద్యాలయం ఇంగ్లీషు లిటరేచర్‌లో ప్రొఫెసర్ కొండ నాగేశ్వరరావు పర్యవేక్షణలో ఆంగ్ల సాహిత్యంలో ఆఫ్రికన్, అమెరికన్ మహిళా రచయితలు అనే అంశంపై ఆమె అధ్యయనానికి యూనివర్శిటీ నుంచి డాక్టరేట్ ప్రదానం చేశారు. మాధవి పదో తరగతి వరకు ముష్టికుంట్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్తి చేశారు. వివాహం అనంతరం మాధవి భర్త శివప్రసాద్ ప్రోత్సాహంతో, తండ్రి బోళ్ల ప్రసాదరావు సహకారంతో అంబేద్కర్ ఓపెన్ యూనివర్శిటీలో డిగ్రీ పూర్తి చేశారు. ఉస్మానియా యూనివర్శిటీ ఎంఎ ఇంగ్లీషు పూర్తి చేశారు. రామకృష్ణ మఠంలో ఇంగ్లీషు కోర్సు పూర్తి చేశారు. జాతీయ, అంతర్జాతీయ పత్రికల్లో ఇరవైకి పైగా పరిశోధన పత్రాలు ప్రచురించారు. దీంతో పాటు ఆంధ్ర మహిళ సభ కళాశాలలో కర్నాటిక్ సంగీతంలో డిప్లొమా పూర్తి చేశారు. ఇండియన్ రెడ్ క్రాస్‌సొసైటీ నుంచి ఉత్తమ మహిళా ఉపాధ్యాయురాలిగా పురస్కారాన్ని అందుకున్నారు. బోళ్ల మాధవి సోదరి బోళ్ల ప్రవంతి మహేశ్వరం బిసి గురుకుల కళాశాలలో జూనియర్ లెక్చరర్‌గా విధులు నిర్వర్తిస్తూ, ఇటీవల ప్రిన్సిపాల్‌గా పదోన్నతి పొందారు. డాక్టరేట్ పొందిన బోళ్ల మాధవిని సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు, సిపిఐ జిల్లా సమితి సభ్యులు తూము రోషన్ కుమార్, ఏనుగు గాంధీ, సహాయ కార్యదర్శులు జక్కుల రామారావు, ఆకెన్ పవన్‌లు అభినందించారు.

## చావా నరేంద్రకు నివాళి



*బోనకల్, మే 20, ప్రభాతవార్త*
కలకోట గ్రామానికి చెందిన చావా నరేంద్ర అనారోగ్యంతో మృతి చెందారు. వారి భౌతికకాయాన్ని సోమవారం పలువురి సందర్శించి నివాళ్లర్పించారు. బిజెపి జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ, వరంగల్ మాజీ ఎమ్మెల్యే క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మారుతినేని ధర్మారావు, జిల్లా కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు చావా కిరణ్, మధిర అసెంబ్లీ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు గుగులోత్ నాగేశ్వరరావు, మాజీ ఎంపిటిసి మందా రాజ్యం, బోనకల్ మండల ప్రధాన కార్యదర్శి గంగుల నాగేశ్వరరావు, మాజీ ఉపసర్పంచ్ యార్లగడ్డ రాఘవరావు, చావా రామారావు పాల్గొని నివాళ్లర్పించారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## నాగులవంచ వాసికి బంగారు పతకం

*చింతకాని, మే 1,, ప్రభాతవార్త :*



మారు మూల గ్రామానికి చెందిన చెట్టు పోగు సింహాద్రి తన ఊరు ను యావత్ భారతదేశానికి పరిచయం చేసి శభాష్ అనిపించాడు చింతకాని మండలం నాగులవంచ గ్రామానికి చెందిన చెట్టు పోగు సింహాద్రి కు జాతీయ స్థాయిలో నిర్వహించిన పరుగు పందేంలో ఎజ్ 19, 1600 మీటర్ల పరుగువందెంలో బంగారు పతకం దక్కింది, చెట్టు పోగు వీరబాబు దేవమణి దంపతుల కుమారుడు సింహాద్రి పదో తరగతి వరకు గవర్నమెంట్ పాఠశాలలో చదివాడు ఇంటర్ నాగులవంచ గవర్నమెంట్ కళాశాల లో చదివాడు ఇటీవల కాలం లో వరంగల్ లో అగ్నివీర్ డిఫెన్స్ అకాడమీ లో ఆర్మీకి శిక్షణ పొందుతూ ఈ తరుణంలో ఢిల్లీలో నిర్వహించిన ఫిట్ ఇండియా ఫెడరేషన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో పరుగు పందెం పోటీలు నిర్వహిస్తున్నట్లు తన అకాడమీ, కోచ్ ద్వారా తెలుసుకొని ఢిల్లీకి వెళ్లి పోటీలో పాల్గొన్నాడు మే 18 నుండి 21 వరకు ఢిల్లీలో లో పోటీలు జరిగాయి దేశంలో వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన యువకుల తో పోటీ పడి తన ప్రతిభ తో మొదటి స్థానం లో నిలిచిన చెట్టు పోగు సింహాద్రి జీతీయ స్థాయిల పరుగు పందెంలో మొదటి స్థానం సాధించినందుకు అంతర్జతీయ పరుగుపందెంలో ను జూన్ 20 నుండి 25 జరుగుతన్న అంతర్జతీయ స్థాయిలో జరిగే పరుగు పందెం లో కూడా సెలెక్ట్ అవ్వడం విశేషం బంగారు పతకం సాధించిన సింహాద్రిని మనలో ఉన్న పలువురు ప్రముఖులు మేధావులు అభినందించారు.

## వార్త ఎఫెక్ట్...

ఎట్టకేలకు కదిలిన అధికార యంత్రాంగం...

పునుగు చెరువు అక్రమ కట్టడం తొలగించిన అధికారులు...

అనుమతులు లేకుండా నిర్మిస్తే చర్యలు తప్పవు....

హెచ్చరికలు జారీచేసిన వైనం....



*చింతకాని, మే 20, ప్రభాతవార్త :*
మండల పరిధిలోని వందనం గ్రామ శివారులో గంగమ్మ దేవాలయానికి ఆనుకొని ఉన్న పునుగు చెరువులో కొందరు ఆక్రమించుకొని అక్రమ కట్టడాలు నిర్మిస్తుండటంతో ఈ నెల 16వ తేదీన కబ్జాదారుడు బరితెగింపు అనే కథనాన్ని వార్త జాతీయ దిన పత్రికలో ప్రచురించిన సంగతి తెలిసిందే దీంతో స్పందించిన ఉన్నత అధికారులు సోమవారం అక్రమ కట్టడాలను జెసిబిల ద్వారా కూల్చేశారు ఈ సందర్భంలో అధికారులు మాట్లాడుతూ అనుమతులు లేకుండా అక్రమంగా కట్టడాలు నిర్మిస్తే చర్యలు తప్పవని వారు హెచ్చరించారు.

## అంజయ్య మరణం తీరని లోటు

*మోటకొండూర్,ప్రభాతవార్త:*
మోటకొండూర్ అంజయ్య మరణం సీపీఐ పార్టీకి, తన కుటుంబానికి తీరని లోటు అని సిపిఐ జిల్లా సహాయక కార్యదర్శి బోలగాని సత్యనారాయణ అన్నారు. ఇక్కుర్తి గ్రామంలో అంజయ్య మృతి చెందగా సోమవారం అంజయ్య మృతదేహానికి ఎర్రజెండా కప్పి పలువురు నాయకులు నివాళులర్పించారు.

## బీటీరోడ్లు మంజూరు చేయాలని ఎమ్మెల్యేకు వినతి



**చంద్రుగొండ, మే 20 - (ప్రభాతవార్త):**
మండలంలోని గ్రామాలకు బీటీ రోడ్లు మంజూరు చేయించి వెంటనే పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని మండల బీజేపీ పార్టీ నాయకుడు గుగులోత్ శ్రీనివాస్ నాయక్ కోరారు. సోమవారం మండల పర్యటనకు వచ్చిన ఎమ్మెల్యే జారె ఆదినారాయణను కలిసి వినతి పత్రం అందించారు. చంద్రుగొండ నుంచి పోకలగూడెం మీదుగా నల్లబండబోడు వరకు 4 కిలో మీటర్లు బీటీ రోడ్డు, వెంకట్యాతండా పంచాయతీలో వంకనంబర్ నుంచి నల్లబండబోడు వరకు 3 కిలో మీటర్లు బీటీ రోడ్లు వెంటనే మంజూరు చేయించాలని అన్నారు. మంగయ్య బంజర మెయిన్‌రోడ్ నుంచి 2 కిలో మీటర్ల పరిధిలో గుట్టపైన ఉన్న శివాలయం వరకు బీటీరోడ్డు, వెంకట్యాతండాలో ముత్యాలమ్మ గుడి బీటీ రోడ్డు నుంచి వెంకట్యాతండా డంపింగ్ యార్డు వరకు 3 కిలో మీటర్లు బీటీ రోడ్డు మంజూరు చేయించాలని కోరారు.

## పిడుగుపాటుకు ఇల్లు దగ్ధం





**కొత్తగూడెం/సుజాతనగర్, మే 20 - (ప్రభాతవార్త):**
సుజాతనగర్ మండలంలోని కోయగూడెం పంచాయతీ శివారు ఉప్పరిగూడెం గ్రామంలో మాలోత్ లక్ష్మణ్ ఇంటిపై పిడుగు పడటంతో ఇంట్లో ఉన్న వస్తువులన్నీ కాలి బూడిదయ్యాయి. ఇంట్లో ఉన్న 20 బస్తాల బియ్యం, 1 క్వింటా జొన్నలు, టేబుల్, గ్రైండర్, మిక్సర్, బీరువా పూర్తిగా కలిపోయాయి. డబుల్‌కాట్ మంచం, టీవీ, వాషింగ్ మిషన్, గ్యాస్ పొయ్యి, వంట సామాన్లు పూర్తిగా కాలిపోయాయి. దీంతో బాధితులు లబోదిబోమన్నారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని కోరుతున్నారు.

## పిడుగుపాటుకు పది పశువులు మృతి



**పాల్వంచ క్రైం, మే 20 - (ప్రభాతవార్త):**
పాల్వంచ మండలంలోని రేగులగూడెం పంచాయతీ రాళ్లవలక గ్రామంలో ఘోరం జరిగింది. సోమవారం సాయంత్రం నాలుగు గంటల సమయంలో వర్షం కురిసింది. ఉరుములతో కూడిన భారీ వర్షం పడటంతో పిడుగుపాటుకు పది పశువులు దుర్మరణం చెందాయి. నిరుపేద రైతులు పద్దం లక్క, మడకం జోగా, మడివి లక్క అనే రైతులకు చెందిన ఆవులు



అన్ని మృత్యువాత పడ్డాయి. నిరుపేద రైతులైన తమను ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఐ మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచందర్‌రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## కర్రల ట్రాక్టర్ పట్టివేత- నిందితులపై కేసు నమోదు



**జూలూరుపాడు, మే 20 - (ప్రభాతవార్త):**
మండలంలోని పాపకొల్లు బీటు బీమలపాడు అటవీ ప్రాంతం నుంచి అక్రమంగా కర్రలు తరలిస్తున్న ట్రాక్టర్‌ను అటవీశాఖ అధికారులు పట్టుకున్నారు పడమటి నర్సాపురం గ్రామానికి చెందిన మాలోత్ కిషోన్ అనే వ్యక్తి కాకరపాదులకు సపోర్టుగా నిలిపేందుకు కిరాయి ట్రాక్టర్‌పై 160 కర్రలను తరలిస్తుండగా అటవీశాఖ సిబ్బంది పట్టుకొని స్థానిక రేంజ్ కార్యాలయానికి తరలించారు. ఈ సందర్భంగా రేంజర్ అధికారి ప్రసాదరావు మాట్లాడుతూ... పట్టుకున్న అటవీ ఫలసాయం విలువ రూ.21 వేలు ఉంటుందని నిందితులపై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. ఈ దాడుల్లో ఎఫ్ఎస్‌వో మల్లయ్య, కిషన్, చింతా వెంకటేశ్వర్లు, విజయలక్ష్మి, ఎఫ్‌బీవోలు, ఫైర్ వాచర్లు లాజరు, సాధిక్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి ఆలయ ప్రతిష్ఠామహోత్సవాలు



**కొత్తగూడెం టౌన్, మే20 - (ప్రభాతవార్త):**
ఆలయంలో ప్రతిష్ఠామహోత్సవాలను వేడుకగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. కొత్తగూడెం పవర్‌హౌస్‌బస్తీలోని శ్రీచంద్రమౌళీశ్వరాలయంలో శివలింగ ప్రతిష్ఠామహోత్సవాలను పురస్కరించుకొని ఈనెల 21 నుంచి 25వరకు ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు, వాహన సేవలు, గురువారం కల్యాణ వేడుక, శుక్రవారం రథోత్సవం, శనివారం పూర్ణాహుతి కార్యక్రమాలుంటాయన్నారు. భక్తులు అధికసంఖ్యలో పాల్గోనాలని కోరారు.

## ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి



**భువనగిరి రూరల్,(ప్రభాతవార్త):**
యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు ఫకీర్ రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్‌లోని వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్ మోహన్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ.. ధాన్యం కొనుగోలు ఆలస్యం కావడం వలన వర్షాలు పడి తీవ్రంగా రైతులు నష్టపోతున్నారు. తడిసిన ధాన్యాన్ని కూడా ఏ గ్రేడ్ రేటు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ధాన్యం కొనుగోలు వేగవంతం చేయ్యాలని, లేనిపక్షంలో రైతులతో కలిసి పెద్ద ఎతుత్న ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు చొక్కా రెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి వల్దాస్ రాజ్ కాళభైరవ, రాములు, భువనగిరి మండల అధ్యక్షుడు సురేష్ రెడ్డి, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు మానిక్యం రెడ్డి, పట్నం కిట్టు, దిలీప్, వెంకటేష్, నరేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే



**చంద్రుగొండ, మే 20 - (ప్రభాతవార్త):**
మండల కేంద్రమైన చంద్రుగొండలో ఆంధ్రప్రభ విలేఖరి మునగల కోటాచారి తల్లి ఇటీవల అనారోగ్యంతో మరణించారు. సోమవారం ఆయన నివాసానికి ఎమ్మెల్యే జారె ఆదినారాయణ వెళ్లి సంతాపం తెలిపారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను ఆదుకుంటాం

- ఎమ్మెల్యే జారె ఆదినారాయణ



**చంద్రుగొండ, మే 20 - (ప్రభాతవార్త):**
అగ్ని ప్రమాదాల్లో నష్టపోయిన బాధిత కుటుంబాలను ఆదుకుంటామని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అన్నారు. మండలంలోని మహ్మద్‌నగర్‌లో ఇటీవల విద్యుదాఘతానికి గురై బడేమియా అనే వ్యక్తి పూరిల్లు పూర్తిగా దగ్ధమైన విషయం తెలిసిందే. ఈ క్రమంలో సోమవారం మండల పర్యటనకు వచ్చిన ఎమ్మెల్యే బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ప్రభుత్వం నుంచి సహాయం అందేలా కృషి చేస్తానని అన్నారు. తిప్పనపల్లిలో ఇటీవల మృతి చెందిన మైనార్టీ నాయకుడు యూసుఫ్ మియా, చంద్రుగొండలో జర్నలిస్టు తల్లి మృతికి ఆయన సంతాపం తెలిపారు. ఆయన వెంట భోజ్యా నాయక్, గోవిందరెడ్డి, సారేపల్లి శేఖర్, సైదా, రసూల్, లంకా విజయలక్ష్మి, రుక్మిణి, శంకర్‌లు పాల్గొన్నారు.

## రూ.200 కోసం అన్నపై దాడికి పాల్పడిన సోదరుడు

**పాల్వంచ క్రైం, మే 20 - (ప్రభాతవార్త):**
సొంత అన్నపై తమ్ముడు దాడి చేసిన ఘటనపై పాల్వంచ రూరల్ పోలీసులు సోమవారం కేసు నమోదు చేశారు. పాల్వంచ మండలం నాగారం కాలనీకి చెందిన నరుకుడు దుర్గాప్రసాద్ తన తమ్ముడు పెద్దిరాజుకు రూ.200 బాకీ పడ్డాడు. మదనయం సేవించిన పెద్దిరాజు తన అన్నను డబ్బులు ఇవ్వమని అడగ్గా దుర్గాప్రసాద్ ప్రస్తుతం తన వద్ద లేవని, తర్వాత ఇస్తానని చెప్పాడు. కానీ మద్యం మత్తులో ఉన్న పెద్దిరాజు కర్రతో అన్నపై దాడి చేయగా దుర్గాప్రసాద్ తలకు బలమైన గాయాలయ్యాయి. చికిత్స తీసుకున్న అనంతరం దురాప్రసాద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. రూరల్ ఎస్సై శ్రీనివాస్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# హరిత హారం లక్ష్యం రోడ్డు పాలు

## -పంచాయతీలు నాటుతున్నాయి.....ట్రాన్స్‌కో నరికివేస్తోంది -పట్టించుకునేవారేరి

**ములకలపల్లి, మే 21 (ప్రభాతవార్త) :** ప్రభుత్వం హరితలక్ష్యంతో ముందుకు సాగుతుంటే కిందిస్థాయిలో అధికారుల నిర్లక్ష్యంతో ఆ లక్ష్యం కాస్తా రోడ్డుపాలవుతోంది. గ్రామాలు పచ్చగా ఉండాలనే ఉద్దేశ్యంతో లక్షల రూపాయలు ఖర్చుచేసి హరితహారంలో భాగంగా రోడ్ల వెంబడి మొక్కలు నాటుతుంటే...వాటిని మరో శాఖ విద్యుత్ సరఫరాలో కరెంటు వైర్లకు అడ్డం



వస్తున్నాయని నిర్దాక్షిణ్యంగా నరికివేస్తూ ప్రభుత్వ లక్ష్యానికి తూట్లు పొడుస్తోంది. దీనికి సంబంధించి వివరాలిలా ఉన్నాయి. ములకలపల్లి



మండలం సీతాయిగూడెం-జగన్నాధపురం పంచాయతీల మధ్యలో ప్రధాన రహదారికి ఇరువైపులా హరితహారంలో భాగంగా నాటిన మొక్కలను విద్యుత్‌శాఖ తమ కరెంటు లైన్లకు అడ్డం వస్తున్నాయని నరికిపారేయడంతో పాటు వాటిని రోడ్డు మీదే వదిలివేయడంతో వచ్చిపోయే వాహనదారులు అసహనం వ్యక్తం చేస్తూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని వాపోతున్నారు. లక్షల రూపాయలు వెచ్చించి హరితహారం పేరుతో ఇలా మొక్కలు నాటడమే కానీ అవి పెరిగిన దాఖలాలు ఏనాడూ లేవని, ఇటు పంచాయతీ అధికారుల నిర్లక్ష్యంతో పాటు మరోపక్క ఆ మొక్కలు వృక్షాలుగా మారి కరెంటు తీగెలకు అడ్డం వస్తున్నాయనే నెపంతో ట్రాన్స్‌కో అధికారులు నరికివేయడం వల్ల లక్షలాది రూపాయలు ప్రభుత్వానికి గండి కొట్టినట్లు అవుతుందని, అంతేకాకుండా చేసిన పని పూర్తిచేయకుండా అర్ధాంతరంగా నిలిపివేయడంతో నరికివేసిన మొక్కలు రోడ్డుపై అడ్డంగా



ఉండటంతో వాహనదారుల ప్రమాదాలకు కారణమవుతున్నాయని అధికారుల తీరు ఇదేనా అంటూ వలువురు వాహనదారులు మండిపడుతున్నారు.




## పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మీదేవిపల్లి, చంద్రుగొండ

### వంతెన నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తిచేయాలి



**ములకలపల్లి, మే 20 (ప్రభాతవార్త) :** ముత్యాలంపాడు-జగన్నాధపురం మధ్య నిర్మిస్తున్న వంతెన నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తిచేయాలని గంగారం ఎంపీటీసీ మడకం విజయ డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక నాయకులతో కలిసి వంతెన నిర్మాణ పనులను పరిశీలించి నత్తనడకన పనులు జరుగుతున్నాయని, వర్షాకాలం సమీపిస్తున్నా ఇంకా ఫిల్లర్స్ కూడా భూమి నుంచి పైకి రాలేదని, ఇలా అయితే వానాకాలంలో రాకపోకలకు ఇబ్బందులు తప్పవన్నారు. వంతెన నిర్మాణంలో వాడే ఇసుక నాణ్యతతో లేదని, నిబంధనల ప్రకారం గోదావరి ఇసుక వాడాల్సి ఉండగా అందుకు విరుద్ధంగా వాగులోని నాణ్యతలేని ఇసుక వాడుతున్నారని ఆరోపించారు. సంబంధిత అధికారులు దగ్గరుండి పనులు పర్యవేక్షించాలని, నాణ్యతతో పనులు చేపట్టాలన్నారు. ఆమె వెంట యువజన కాంగ్రెస్ నాయకులు మడకం నర్సింహారావు, మడకం రవి, ఈసం విజయ్‌లు ఉన్నారు.

## సీనియర్ న్యాయవాది వరదాచారి మృతి

**ఖమ్మం లీగల్, మే 20, (ప్రభాతవార్త):** ఖమ్మం పట్టణం బ్రాహ్మణబజార్‌కు చెందిన సీనియర్ న్యాయవాది ఎవి వరదాచారి అనారోగ్యంతో ఖమ్మం ప్రైవేట్ హాస్పిటల్ శ్రీరక్షా హాస్పిటల్‌లో సోమవారం రాత్రి మరణించారు. గతంలో పిపి, గవర్నమెంట్ న్యాయవాదిగా పనిచేశారు. న్యాయవాది మృతికి బార్ అసోసియేషన్ అధ్యక్షులు నేరెళ్ల శ్రీనివాసరావు, బార్ కౌన్సిల్ సభ్యుడు కొల్లి సత్యనారాయణ, కార్యదర్శి చింతనిప్పు వెంకట్, తెల్లాకుల రమేష్‌బాబు, సీనియర్, జూనియర్ న్యాయవాదులు ఆయన మృతికి సంతాపం తెలిపారు.

## రామకృష్ణాపురంలో వికసించిన మే పుష్పం

### తిలకించేందుకు ఆసక్తిని కనపర్చిన గ్రామస్తులు



**కామేపల్లి, మే 20 (ప్రభాతవార్త):** కామేపల్లి మండలం రామకృష్ణాపురం గ్రామంలో గుడిపూడి సాంబశివరావు అనంతలక్ష్మి దంపతుల నివాస గృహం లో సోమవారం మే పుష్పం వికసించింది. ఏడాదికి ఒక సారి అరుదుగా మే పుష్పం మే నెలలోనే వికసిస్తుంది. వారి ఇంటి ఆవరణంలో పూల తోటలోని మే పుష్పం వికసించింది. దీంతో మే పుష్పంను తిలకించేందుకు మహిళలు, గ్రామస్తులు, రైతులు, యువజనులు ఆసక్తిని కనవరుస్తున్నారు. ఇంటి ఆవరణంలో పచ్చని ఆహ్లాదకర వాతావరణం కొరకు పూల మొక్కలను సాంబశివరావు, అనంతలక్ష్మి దంపతులు పెంచి ఆదర్శంగా నిలవడం పట్ల గ్రామస్తుల వారిని అభినందించారు.

## పైప్‌లైన్ పనులను అడ్డుకున్న గ్రామస్తులు



**లక్ష్మీదేవిపల్లి, మే 20 - (ప్రభాతవార్త):** రేగళ్లలో జరుగుతున్న కిన్నెరసాని పైప్‌లైన్ల పనులను గ్రామస్తులు అడ్డుకున్నారు. తమ గ్రామానికి కూడా పైప్‌లైన్ కనెక్షన్లు ఇవ్వాలంటూ వారు ఆందోళన చేశారు. కొద్దిసేపు పనులను అడ్డుకున్నారు. స్థానిక మహిళలు గుత్తేదారులతో వాగ్వాదానికి దిగారు. ఆయన వారికి నచ్చజెప్పి అధికారులతో మాట్లాడుకోవాలని చెప్పడంతో వారు శాంతించారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**పాల్వంచ రూరల్, మే 20 - (ప్రభాతవార్త):** కొత్తగూడెంలోని త్రివేణి విద్యాసంస్థల్లో 2002-2003 సంవత్సరంలో పదవ తరగతి చదివిన విద్యార్థులు సోమవారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. పాల్వంచ పెద్దమ్మగుడి సమీపంలోని అమ్మ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన ఈ వేడుకలో ముఖ్య అతిథిగా తమకు విద్యాబుద్ధులు నేర్పిన పండితులు పాల్గొన్నారు. స్కూల్ యాజమాన్యంకు పూర్వ విద్యార్థులు సన్మానించారు. ప్రిన్సిపల్ మురళీకృష్ణ మాట్లాడుతూ... 2002-2003 పదవ తరగతి చదివిన విద్యార్థులు ఉపాధ్యాయులతో ఎంతో సన్నిహితంగా ఉండే వారని, మీ అందరితో నాకు మర్చిపోలేని జ్ఞాపకాలు ఉన్నాయని, మీరందరూ ఈ రోజు వివిధ రంగాల్లో ప్రభుత్వ ఉద్యోగాల్లో ఉన్నందుకు మా పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు ఎంతో అభివృద్ధిచెందారని చెప్పుకోవడానికి నాకు ఎంతో గర్వకారణంగా ఉందని అన్నారు. అనంతరం 21 సంవత్సరాల తర్వాత తామంతా కలుసుకొని సంతోషంగా గడిపారు. ఆటపాటలతో సందడి చేశారు. నాటి ఉపాధ్యాయులను వారు సన్మానించుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ప్రదీప్, జగదీష్, కుమార్ రాజా, కార్తీక్, రాంమోహన్, శ్రీనివాసరెడ్డి, సంధ్య, ఇందిరా ప్రియదర్శిని పాల్గొన్నారు.

## నేడు కొత్తగూడెంలో తీన్మార్ మల్లన్న పర్యటన



**పాల్వంచ, మే 20 - (ప్రభాతవార్త):** వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న తీన్మార్ మల్లన్న ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం కొత్తగూడెం రానున్నారని, ఆయన పర్యటనను జయప్రదం చేయాలని డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకు కొత్తగూడెం పట్టణంలోని కొత్తగూడెం క్లబ్‌లో మల్లన్నతో పాటు మిత్రపక్షాల నాయకులు, పట్టభద్రులతో సభ ఏర్పాటు చేయనున్నారని, రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యేలు కూనంనేని సాంబశివరావు, డీసీసీ అధ్యక్షుడు పొదెం వీరయ్య, సీపీఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య, సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషాలు పాల్గొననున్నారని, గ్రాడ్యుయేట్లు, నాయకులు ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## తీన్మార్ మల్లన్న గెలుపుకోసం ఎడవల్లి విస్తృత ప్రచారం



**పాల్వంచ టౌన్, మే 20 - (ప్రభాతవార్త):** తీన్మార్ మల్లన్న గెలుపు కోసం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఎడవల్లి కృష్ణ విస్తృత ప్రచారం చేశారు. పాల్వంచలోని కేఎల్ఆర్ కాలేజీ, మున్సిపల్ కార్యాలయంలో ప్రచారం చేశారు. తీన్మార్ మల్లన్నను గెలిపించుకుందామని, హస్తం గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించుకొని శాసనమండలికి పంపించాలని కోరారు. ప్రజా సమస్యలపై అనేక ఉద్యమాలు, అధికారులను సైతం నిలదీసే ప్రజలకు న్యాయం జరిగే వరకు పోరాడిన నాయకుడు తీన్మార్ మల్లన్న అని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వం కూడా వైఫల్యాలను ఎత్తి చూపినవ్యక్తి తీన్మార్ మల్లన్న అందరికీ సుపరిచితులని అన్నారు. అధికారం లేకపోయినా అనునిత్యం ప్రజా



సమస్యలపై పోరాడుతూనే ఉన్నారని, అలాంటి మల్లన్నకు భారీ మెజార్టీతో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నూకల రంగారావు, చింతల నాగరాజు, గద్దల రమేష్, చారి, సాంబయ్య, మల్లన్న టీమ్ మహేష్, వర్మ, అద్దంకి బాబు పాల్గొన్నారు.

# ఈసారి మోసపోతే గోసపడ్తారు

- ఆరు గ్యారెంటీలు అమలవుతున్నాయా.?
- సాధ్యంకాని వాగ్దానాలతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్
- మరలా మోసం చేసేందుకు కుటిల యత్నం చేస్తోంది
- గ్రాడ్యుయేట్లు ఆలోచించి ఓట్లు వేయండి

**ఆత్మీయ సమావేశ సభలో టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**



**కొత్తగూడెం, మే 20 - ప్రభాతవార్త:**

ఈసారి కూడా మోసపోతే గోసపడ్తారు... ఆరు గ్యారెంటీలు అమలుకు సాధ్యం కాని వాగ్దానాలతో అరచేతిలో వైకుంఠం చూపించి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఏనుగు రాకేష్‌రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ సోమవారం కొత్తగూడెం క్లబ్‌లో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని కీలక వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ తెలంగాణను అన్ని విధాలా అభివృద్ధి పథంలో నడిపించారని అన్నారు. అయినప్పటికీ కాంగ్రెస్ విచ్చలవిడి తప్పుడు వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిందని, ప్రజలు మార్పును కోరుకున్నారని, అధికారం ఎవడబ్బ సొమ్ము కాదని స్పష్టం చేశారు. మార్పును స్వాగతిస్తున్నామని తెలంగాణ ప్రజల పక్షాన నిలబడి నిత్యం పోరాడుతామన్నారు. గడిచిన కొద్ది రోజుల్లోనే కాంగ్రెస్ పార్టీ వైఖరి ప్రజలకు అర్థమైందని, రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీ ప్రచారాల్తో తెలంగాణలో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామంటూ ఇతర రాష్ట్రాల్లో ప్రచారం చేసుకుంటున్నారని, ఆరు గ్యారెంటీలు ప్రజలకు చేరాయా.? 2500 రూపాయలు మహిళలకు అందాయా అని ప్రశ్నించారు. తాము అధికారంలోకి ఉన్నప్పుడు 2 లక్షల ఉద్యోగాలు ఇచ్చామని, వాటిని ప్రచారం చేసుకొని నిరుద్యోగుల మద్దతు పొందడంలో విఫలమయ్యామని అన్నారు. రేవంత్‌రెడ్డి అధికారంలోకి రాగానే ఎలాంటి నోటిఫికేషన్ ఇవ్వకుండానే 30 వేల ఉద్యోగాలు ఇచ్చామని చెప్పకోవడం సిగ్గుచేటని అన్నారు. అవి కేసీఆర్ సీఎంగా ఉన్న రోజుల్లో శ్రీకారం చుట్టినవే అని, కేసులు,లీకుల పేరుతో ప్రభుత్వంపై భారీగా దుష్ప్రచారం చేసి ఆపడంతో వాటిని నిరుద్యోగులకు అందించడంలో ఆలస్యమైందని పేర్కొన్నారు.

**- అబద్దాల రేవంత్ ప్రభుత్వాన్ని నమ్మకండి...**

కాంగ్రెస్ 65 ఏండ్ల పాలనలో చేసింది శూన్యమని కేటీఆర్ వ్యాఖ్యానించారు. అభివృద్ధి జరిగింది కేసీఆర్ హయాంలోనే అని స్పష్టం చేశారు. కొత్తగూడెం అగ్నిగుండం అని, తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసింది ఈ ప్రాంతమని గుర్తు చేశారు. ఏనాడైనా మెడికల్ కాలేజీ వస్తుందని అనుకున్నారనా, కొత్తగూడెంని జిల్లా అవుతుందని బావించారని, అవి సాధ్యం చేసింది కేసీఆర్ అన్నారు. మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఊసరవెల్లిలా రంగులు మార్చినట్లు పథకాలు అమలు చేయడంలో తేదీలు మారుస్తున్నారని విమర్శించారు. సాధారణ వ్యవసాయ కుటుంబంలో జన్మించి బిట్స్ పిలానీలో చదివి గోల్డ్ మెడల్ సాధించి అమెరికాలో ఉద్యోగం చేస్తూ మాతృభూమికి తన ప్రజలకు సేవ చేయాలనే తలంపుతో ఉద్యోగాన్ని వదులుకొని వచ్చిన వ్యక్తి రాకేష్‌రెడ్డి అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఓడినా వచ్చిన స్టం లేదని, యువత హక్కులను శాసనమండలిలోధిక్కార స్వరం ఉంచాలని అధికారం స్వరం కాదని అన్నారు. ఇవతల గోల్డ్ మెడలిస్టు, అవతల బ్లాక్‌మెయిలర్ పోటీలో ఉన్నారని, ఎవరు కావాలో ఆలోచన



చేయాలని అన్నారు. ప్రజాస్వామ్యం వర్ధిల్లాలంటే అధికార పక్షంతో పాటు ప్రతిపక్షం కూడా బలంగా ఉండాలని అన్నారు. విద్యావంతులు గ్రాడ్యుయేట్లు ఉదాసీనంగా ఉంటే మోసానికి ఓటేసినట్లేనని అన్నారు. మొదటిసారి మోసం జరిగితే మోసం చేసినవాడు తప్పు, కానీ మళ్లీ అదే వ్యక్తి చేతిలో రెండోసారి కూడా మోసపోతే ఈ సారి తప్పు మనది అవుతుందని గుర్తు పెట్టుకోవాలని అన్నారు. మీ తరపున గళమెత్తి కొట్లాడాలంటే రాకేష్‌రెడ్డి లాంటి విద్యావంతులకు అవకాశం ఇవ్వాలని అభ్యర్థించారు. ఈ సభలో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, బీఆర్ఎస్ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, రేగా కాంతారావు, మాజీ ఎమ్మెల్యేలు వనమా వెంకటేశ్వరరావు, తాటి వెంకటేశ్వర్లు, మెచ్చ నాగేశ్వరరావు, బానోత్ హరిప్రియ, దిండిగల రాజేందర్, మున్సిపల్ చైర్‌పర్సనర్ కాపు సీతాలక్ష్మి, బీఆర్ఎస్ నాయకులు, ఎంపీపీలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిని గెలపించండి

**- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

**ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త:**

అక్రమాలు... బ్లాక్ మెయిలింగ్ గజదొంగగా పేరొంది జైలుకు వెళ్లిన కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న కావాలా..? విద్యావేత్త, గోల్డ్‌మెడలిస్ట్, ప్రజలపై అవగాహన కల్గిన బీఆర్ఎస్ అభ్యర్థి రాకేష్‌రెడ్డి కావాలో ఓటర్లు తెల్చుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పట్టభద్రులకు పిలుపునిచ్చారు. పట్టబద్రుల ఎన్నికలను పురస్కరించుకొని ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని కొత్తగూడెం, ఇల్లందు, ఖమ్మం పట్టణాల్లో సోమవారం జరిగిన సభల్లో ఆయన ప్రసంగించారు. కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న 56కేసులు, 70రోజులు జైలు జీవితం గడిపినా తీన్మార్ మోసగాడని అలాంటి వాళ్లను సమాజం నుంచి బహిష్కరించాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే దోపిడి, దౌర్జన్యాలకు చిరునామా అని అందుకే ఆ పార్టీ నుంచి తీన్మార్ మల్లన్న ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటి చేస్తున్నారని వివరించారు. రాకేష్‌రెడ్డి గొప్ప విద్యావంతుడు, మేథావి, సమాజంలో హితవు కోరే నేత అని పేర్కొన్నారు. ఆసెంబ్లీ ఎన్నికల్లో అమలు గాని వాగ్దానాలు ఇచ్చి ప్రజలను మోసగించి అధికారంలోకి వచ్చిందని వివరించారు. నిరుద్యోగులకు నిరుద్యోగభృతి ఇస్తామని,మహిళలకు మహాలక్ష్మి పథకం రూ.2500/-లు ఆర్ధిక సహాయం చేస్తామని ఇచ్చిన హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ విఫలమైందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రాష్ట్రం అందకారంలోకి పోయిందని ఎక్కడక్కడే రౌడిలు, మాఫియాలు రాజ్యమేలుతున్నారని తీవ్రంగా దుయ్యపట్టారు. బీఆర్ఎస్ రాష్ట్ర ప్రజల సంక్షేమమే ధ్యేయంగా 10ఏళ్లపాటు పనిచేసిందని కాంగ్రెస్ మోసపు వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. రైతులకు బోనస్ ఇస్తామని చెప్పి ఇవ్వకపోగా, దాన్యం రాశులను కొనుగోలు చేసే నాదుడు లేక రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, ఆకాల వర్షాలతో కల్లాల్లోనే ధాన్యం తడిసి ముద్దయిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఖమ్మం, వరంగల్, నల్గొండ పట్టభద్రుల ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి రాకేష్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ సభల్లో ఎంపి నామ నాగేశ్వరరావు, వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, సత్యవతి రాథోడ్, ఖమ్మం జిల్లా పార్టీ అధ్యక్షులు తాత మధు, ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీల్లో పైసల్లేవ్...!

**నిధుల లేక నీరసంగా జీపీలు**

**కరకగూడెం,ప్రభాతవార్తః**

గ్రామ పంచాయతీలను నిధుల కొరత వేధిస్తోంది. ప్రభుత్వ నుంచి డబ్బులు రాక పోవడంతో పారిశుధ్య పనులకు ఇబ్బందులు తప్పడంలేదు.గ్రామాల్లో సర్పంచ్‌ల పాలనకు గడువు ముగిసిపోగా ప్రత్యేక అధికారులకు పరిపాలన బాధ్యతలు అప్పగించారు.గ్రామ కార్యదర్శులు క్షేత్రస్థాయి నిర్వాహనలో ప్రత్యేక అధికారులు పర్యవేక్షణలో గ్రామ పాలన సాగుతోంది.వీరి పాలనకు ముందే పంచాయతీ ఖాతాలు ఖాళీ అయిపోయాయి. రాష్ట్ర ప్రభుత్వం నిధులు అందజేయక పోవడంతో ప్రత్యేక పాలన మొక్కుబడిగా మారింది. పంచాయతీల కనీస అవసరాలు తీర్చే బాద్యత కార్యదర్శులపై పడింది.

**మూడు ఖాతాలు ఖాళీ**




పంచాయతీల్లో మూడు రకాల ఖాతాలు ఉంటాయి. ఒకటి ఆస్తి పన్నులు జమా చేసుకునే ఖాతా,గ్రామాల్లో ఆస్తి పన్ను వసూలు అంతంత మాత్రంగా జరగడం ఖర్చు నాలుగింతలు ఉండడంతో ఎప్పుడు ఖాళీగానే ఉంటాయి.రెండోది ఎస్ఎఫ్‌సి (స్టేట్ ఫైనాన్స్ కార్పోరేషన్) ఖాతా ఇందులో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే ప్రత్యేక గ్రాంట్లు వంటివి జమ చేస్తారు.ఈ రెండు ఖాతాల్లో జమ అయ్యే మొత్తం ట్రెజరీ ద్వారా డ్రా చేయాల్సి ఉంటుంది.మూడోది పదిహేనోవ ఆర్ధిక సంఘం నిధులకు సంభందించినది.కేంద్ర ప్రభుత్వం నేరుగా గ్రామ జనాబా ఆదారంగా నిధులు అందజేస్తుంది.ప్రతీ నాలుగు నెలలకు ఒకసారి వీటిని అందజేస్తారు.ఈ నిధులు మాత్రమే పంచాయతీలకు అందుతుండగా వాటిని ప్రత్యేక సూచనల మేరకు ఖర్చు చేయాల్సి ఉంటుంది.స్టేట్ ఫైనాన్స్ నిధులు రెండేళ్లుగా అందడం లేదు.నిబందనల మేరకు ఖర్చు చేయని నిధిలు ఆయా ఖాతాల్లో మిగిలిపోగా మార్చిలో నెలలో వాటిని రాష్ట్ర ప్రభుత్వం వెనక్కి తీసుకుందని పంచాయతీ కార్యదర్శులు చెబుతున్నారు.

**అప్పుల పాలైన కార్యదర్శులు**

గ్రామ పంచాయతీల్లో ట్రాక్టర్ కంతుల చెల్లింపు, కార్మికుల వేతనాలు,తాగునీటి సరఫరా నిర్వాహణ. పారిశుధ్యం తధితర పనుల కోసం నిధులు అందక కార్యదర్శులు దిక్కు తోచని స్థితిలో ఉన్నారు. సమస్యలను ప్రత్యేక అధికారులు దృష్టికి తీసుకెళ్లగా మేము తాత్కాలికం, నిధులు ఎలా సమకూర్చుకోవాలో మీకే తెలియాలి ప్రభుత్వం నుంచి నిధులు వస్తే ముందుగా మీరే తీసుకోవచ్చు గ్రామంలోనే ఎవరితోనైనా సర్ధుబాటు చేయండి అంటు సలహా ఇచ్చి తప్పించు కుంటున్నారని కార్యదర్శులు ఆవేధన వ్యక్తం చేస్తు న్నారు. కార్యదర్శులు ఇప్పటికే ఒక్కో పంచాయతీ నుం చి లక్షవరకు అప్పుచేసి ఖర్చు చేసినట్లు తెలుస్తుంది. కొ న్ని పంచాయతీల్లో గత ఆరు నెలలుగా పారిశుధ్య కార్మి కులకు వేతనం చెల్లించక పోవడంతో వారు ఆంధోళన చెందుతున్నారు.

# పంట బీమాకు బయోమెట్రిక్ ప్రతిపాదన

**రైతులతో డిక్లరేషన్ తీసుకున్నాకే... ఉచిత పంటల బీమా పథకం యోచన**

**రానున్న వర్షాకాలం నుండే అమలు**

**వ్యవసాయ శాఖ క్లస్టర్ల వారిగా కసరత్తు**



రఘునాథపాలెం, ప్రభాతవార్త: రానున్న వర్షాకాలం నాటికి గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయశాఖ క్లస్టర్లగా విభజించి పంటల బీమాకు బయోమెట్రిక్ విధానం ప్రతిపాదన అమల్లోకి తీసుకురావాలని కసరత్తు జరుగుతుంది. గ్రామాన్ని యూనిట్‌గా తీసుకొని మండలాల్లోని మండల వ్యవసాయశాఖ అధికారులతో, వ్యవసాయశాఖ విస్తరణ అధికారులతో సమన్వయ పరిచి పంటబుకింగ్‌కు శ్రీకారం చుట్టనున్నారు. పంటల బీమా పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలనే అంశంపై క్రాఫ్ ఇన్సూరెన్స్ విభాగం ఈ మేరకు అధ్యాయనం చేస్తుంది. ఈ నేపథ్యంలో సన్న చిన్నకారు రైతులు సాగు చేసిన పంటల దృవీకరణకు రైతుల నుండి బయోమెట్రిక్ తీసుకోవాలనే ప్రతిపాదన తెరమీదకు వచ్చింది. ఇప్పటికే వ్యవసాయశాఖ క్రాప్ బుకింగ్ పోర్టల్‌ను అమలు చేస్తున్న విషయం తెలిసిందే. ముందుగా పంట రకం సేకరించి దృవీకరణ కోసం రైతుల నుండి బయోమెట్రిక్ శ్రీకారం చుట్టిన అనంతరం రైతులతో డిక్లరేషన్ తీసుకున్నాకే ఉచిత పంటల బీమా పథకంపై ప్రభుత్వం ఇన్సూరెన్స్ చేసే యోచనలో ఉంది. ప్రతి రైతు దగ్గర నుండి సర్వేనెంబర్ సాగు చేసిన పంట వివరాలు పట్టాదారు పాస్‌పుస్తకం ద్వారా నమోదు అనంతరం ఈ ప్రక్రియను వేగవంతం చేయడానికి ఇప్పటికే వ్యవసాయ శాఖ అధికార యంత్రాంగం నిమగ్నమై ఉంది. వర్షాకాలంలో వేసంగి సీజన్ ప్రారంభం నాటి నుంచి పంటల సాగు ముగిసే వరకు క్రాప్‌బుకింగ్ తప్పనిసరిగా అమల్లోకి తీసుకురావాల్సి ఉంటుంది మండల వ్యవసాయ శాఖ అధికారి తన వద్ద ఉన్న టాబ్‌లో పంటల సాగు నమోదు వివరాలను ఇప్పటికే చేపట్టారు. ఈ మేరకు ఏ పంట ఎన్ని ఎకరాలు సాగు చేసేది ఉత్పత్తి ఎంత వస్తుంది పంటల కొనుగోలు చేపడితే ఏర్పాట్లు ఏ మేరకు చేయాలి అనే అంశాలపై అవగాహన కొరకు క్రాప్ బుకింగ్ యాప్ ఉపయోగంలోకి తీసుకువచ్చారు. ఉచిత పంటల బీమా పథకాన్ని అమలు చేయడానికి పోర్టల్‌లో నమోదైన విస్తీర్ణాన్ని పరిగణలోకి తీసుకొని పంటల వారీగా నిర్ధారించుకోవడానికి రైతుల నుంచి డిక్లరేషన్ తీసుకుంటే మేలనే అభిప్రాయానికి వ్యవసాయ శాఖ దృఢ నిశ్చయంతో ఉంది. వాస్తవ పంటల స్థానాన్ని లెక్కించేందుకు, దిగుబడి పకృతి విపత్తులతో నష్టం సంభవించినపుడు క్షేత్ర స్థాయిలో ఇలాంటి యాప్‌లో పొందుపర్చడం వల్ల సులభతరంగా ఉంటుంది. రైతుల నుంచి బయోమెట్రిక్ తీసుకొని క్షేత్ర స్థాయిలో పంట ప్రదేశాలకు వెళ్లి సమగ్రంగా చర్చించిన తర్వాతే విధి విధానాలు రూపొందించే అవకాశం ఉందని ఆ శాఖ ఓ అధికారి సూచన ప్రాయంగా వెల్లడించారు. జూన్ మొదటి వారం అనగా మరో పక్షం రోజుల్లో ఖరీఫ్ సీజన్ ఆరంభం కానున్న దృష్ట్యా పంటల బీమా సంబంధించిన మార్గదర్శకాలు, బీమా సదుపాయం కంపెనీలతో సంప్రదించి ప్రీమియంను నిర్ధారించడంతోపాటు ప్రభుత్వం బడ్జెట్‌ను కూడా విడుదల చేయాల్సి ఉంది. ఈ పథకాన్ని కేంద్రం అమలు చేస్తున్న ఫసల్ యోజన ప్రయోజనాన్ని దృష్టిలో పెట్టు కొని రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రతిష్ఠాత్మకంగా రైతులపై ఎలాంటి భారం పడకుండా ప్రీమియం చెల్లించే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. ప్రకృతి విపత్తులకు పంటలు నష్టపోతే బీమా కంపెనీల నుంచి నష్టపరిహారం వచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకునే అవకాశం ఉంది. ఈ లెక్కన ధరణి రికార్డుల ప్రకారం గ్రామాల వారీగా రైతులు సాగు చేసే వ్యవసాయభూమి విస్తీర్ణాన్ని సర్వే ఆధారంగా పంటల సాగు బీమా సదుపాయం నష్ట పరిహారం వాటిపై ఉన్నత స్థాయితో కూడిన ఉన్నతాధికారుల బృందం శాస్త్ర సాంకేతిక నిపుణులతో పాటు స్పష్టమైన మార్గదర్శకాలు రూపొందించడానికి కసరత్తు జరుగుతుంది.

## 23న భద్రాచలం గిరిజన గురుకుల ప్రాంగణంలో స్పాట్ కౌన్సిలింగ్

భద్రాచలం ప్రభాతవార్త: భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్ ఆదేశాల మేరకు, గిరిజన గురుకుల ప్రాంతీయ సమన్వయ అధికారి తుమికి వెంకటేశ్వరరాజు ఆధ్వర్యంలో గిరిజన గురుకుల కళాశాలలో ఇంటర్‌లో ప్రవేశాల కొరకు మే 23న భద్రాచలం గిరిజన గురుకుల ప్రాంగణంలో స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఎం.దేవదాసు ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, హెచ్ఈసీ, ఒకేషనల్ గ్రూపులలో మిగిలిన సీట్లు భర్తీకై ఈ కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. టీసీ, స్టడీ, కులం, ఆదాయం, ఫోటోస్, సర్టిఫికెట్లు, నాలుగు జిరాక్స్ సెట్లు తీసుకొని ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే కౌన్సిలింగ్‌కు హాజరుకావాలని తెలిపారు. 2023-24 విద్యా సంవత్సరంలో పదవ తరగతి ఉత్తీర్ణులైన గిరిజన విద్యార్థులకు మాత్రమే అవకాశం ఉందని తెలిపారు.

# నగరంలో కాలువలన్నీ శుభ్రం చేయాలి

**ఆదేశాలు జారీచేసిన నగర కమీషనర్ ఆదర్శసురభి**



కార్పొరేషన్, మే20, ప్రభాతవార్త: నగరంలో 20రోజుల్లో వర్షాకాలం వస్తున్నందున కాలువలన్నీ క్లీన్ చేయాలని, ఎక్కడెక్కడ కాలువలు పూడికపోయినవో లిస్టు ప్రిపేర్ చేసి తమకు ఇవ్వాలని సోమవారం మున్సిపల్ కార్యాలయంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్‌తో ఎన్విరాన్మెంట్ ఇంజనీర్‌తో మీటింగ్‌లో ఎస్పైలకి చెప్పడం జరిగింది. ప్రతిఎస్పై వారి డివిజన్‌లో ఎక్కడైతే వాటర్ ఆగుతుందో వారి డివిజన్ వారిగా లిస్టు ప్రిఫేర్ చేయాలని చెప్పడం జరిగింది. ఎక్కడైతే కాలువల్లో చెత్త ఎక్కువగా పేరుకుపోయిన వాటర్ ఆగుతున్నాయి అనేది గుర్తించి వాటిని గ్యాంగ్ వర్క్ పెట్టి క్లీన్ చేసే ప్రదేశాలు ఏమిటి, మిషనరీతో క్లీన్ చేసే ప్రదేశాలు ఏమి అనేది గుర్తించి డివిజన్ వారిగా కమీషనర్ ఇవ్వాలని ఎస్పై ఆదేశించడం జరిగింది. డివిజన్‌లో పూడుకుపోయినటువంటి మెయిన్ కాలువలు అన్నింటిని గ్యాంగ్ వర్క్ పెట్టి శుభ్రపర్చాలని చెప్పడం జరిగింది. గ్యాంగ్ వర్క్‌తో కాని ఎడల మిషనరీతో శుభ్రపర్చాలని చెప్పడం జరిగింది. కాలువల్లో ఎవరైతే చెత్త వేస్తున్నారు వారిని గుర్తించి వారికి జరిమానా వేయాలని ఎస్ఐలకు చెప్పడం జరిగింది. ప్రతి ఎస్పై రోజుకి కాలువల్లో చెత్త వేసిన ప్రదేశాల్లో ఇంటి యజమానులకు ఎన్ని ఫైన్‌లు వేశారు అనేది కమీషనర్ స్వయంగా పరిశీలిస్తారని చెప్పడం జరిగింది. రోడ్డెమ్మటి పెట్టిన కొబ్బరిబొండాలు షాపులు వాళ్ళ ముంజకాయల వాళ్లు కాలువల్లో ఆ చెత్త వేసినా ఎడల వారికి ఫైన్ భారీగా విధించాలని చెప్పడం జరిగింది. అంతే ఖాళీగా చెత్త పేరుకుపోయినటువంటి ప్లాట్ ఓనర్స్ అందరికి శుభ్రపర్చాలని నోటీసులు ఇవ్వాలని చెప్పడం జరిగింది. శుభపర్చని యెడల వారిపై చర్యలు చేపట్టాలని అన్నారు. వర్షాకాలం వస్తున్నందున ముందుగానే ఆయిల్‌బాల్స్‌ని సమకూర్చు కోవాలని అసిస్టెంట్ కమీషనర్ చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమీషనర్ సంపత్, ఎస్పైలు, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ పాల్గొనడం జరిగింది.




ఖమ్మం, కార్పొరేషన్, రఘునాథపాలెం, కల్లూరల్, ఖమ్మం రూరల్



## ఇంటర్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

**మే 24 నుండి జూన్ 3వరకు సప్లిమెంటరీ పరీక్షలు**

ఖమ్మం విద్యావిభాగం, ప్రభాతవార్త: జిల్లాలో ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు మే 24 నుండి జూన్ 3వరకు జరుగుతాయని, వీటి నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని, ప్రశాంత వాతావరణంలో ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు విజయవంతంగా నిర్వహించాలని జిల్లా రెవిన్యూ అధికారిణి ఎం.రాజేశ్వరి అన్నారు. సోమవారం జిల్లా రెవిన్యూ అధికారిణి నూతన కలెక్టరేట్‌లోని అదనపు కలెక్టర్ చాంబర్‌లో అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో మొత్తం 42సెంటర్లలో ఉదయం, సాయంత్రం పరీక్షలు జరుగుతాయని ఉదయం 9గంటల నుండి 12గంటల వరకు, మధ్యాహ్నం 2.30గంటల నుండి సాయంత్రం 5.30గంటల వరకు పరీక్షలు జరుగనున్నట్లు తెలిపారు. ఈ పరీక్షలకు జిల్లా వ్యాప్తంగా మొదటి సంవత్సరం 10352 మంది విద్యార్థులు, రెండవ సంవత్సరం 4632మంది విద్యార్థులు హాజరవుతారని, పరీక్షలను పకడ్బందీగా నిర్వహించుటకు జిల్లా పరీక్షల కమిటీ ఫ్లయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్‌లను నియమించడం జరిగిందన్నారు. ప్రతి పరీక్షా కేంద్రంలో చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్ పరీక్ష నిర్వహణలో పాల్గొంటారని, ప్రతి సెంటర్‌లో విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలను కల్పించాలని తెలిపారు. సిసి కెమెరా నిఘాలో పరీక్ష ప్రశ్నాపత్రాలు తెరవాలని, ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకొని అన్ని సెంటర్లలో మంచినీటి సౌకర్యం, నిరంతర విద్యుత్తు, వైద్య సదుపాయాలు కల్పించాలని, షెడ్యూల్ ప్రకారం పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని ఆమె అన్నారు. ఈ సమావేశంలో జెడ్పిసిఈవో వినోద్, జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి రవిబాబు, ఉప జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డా.సైదులు, డిఈ టిజి ఎన్పిడిసిఎల్ బాబురావు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ప్రాజెక్టుల పూర్తికి చర్యలు వేగవంతం చేయాలి

**- కేంద్ర క్యాబినెట్ కార్యదర్శి రాజీవ్**



ఖమ్మం, మే 20, ప్రభాతవార్త: జాతీయ ప్రాజెక్టుల పూర్తికి చర్యలు వేగవంతం చేయాలని కేంద్ర క్యాబినెట్ కార్యదర్శి రాజీవ్ అన్నారు. సోమవారం ఢిల్లీ నుండి తెలంగాణ జిల్లాల ఉన్నతాధికారులు, కలెక్టర్లతో పురోగతిలో ఉన్న జాతీయ ప్రాజెక్టుల పనుల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో చేపడుతున్న జాతీయ ప్రాజెక్టులకు భూసేకరణ వేగవంతం చేయాలన్నారు. విజయవాడ నుండి కాజీపేట వరకు 3వ రైల్వేలైన్ ఏర్పాటు పనులు నిలిచిన చోట సమస్యలు పరిష్కరించాలన్నారు. ఖమ్మం నగరం నర్తకి థియేటర్, మద్య గేట్, బుర్హాన్‌పురం, మల్లెమడుగు వద్ద రహదారి రిలోకేషన్ పనులు చేయాలన్నారు. ఎస్ఆర్ఎస్పీ ప్రాజెక్ట్ స్టేజ్-2 భూసేకరణ సమస్యలపై దృష్టి పెట్టాలన్నారు. దీనికి సంబంధించి ప్రిలిమినరి నోటిఫికేషన్ జారీ చేయాలన్నారు. నాగ్‌పూర్, అమరావతి జాతీయ రహదారికి జెఎంఎస్ సర్వే చేపట్టి పూర్తి చేయాలన్నారు. జులై మాసాంతానికి పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని కేంద్ర క్యాబినెట్ కార్యదర్శి తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఖమ్మం నూతన కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్, అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్, ఎస్డీసి రాజేశ్వరి, ఖమ్మం ఆర్డీవో గణేష్, ఏడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాసులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్ మీనన్, ఖమ్మం అర్బన్ తహశీల్దార్ సిహెచ్.స్వామి, అధికారులు పాల్గొన్నారు.




# పినపాకలో పట్టభద్రులు 8,551 మంది ఓటర్లు

- పట్టభద్రుల ఓటర్ల కోసం 11 పోలింగ్ కేంద్రాలు

-మణుగూరు తహసీల్దార్ వి.రాఘవరెడ్డి

*మణుగూరు, ప్రభాతవార్త, మే 20 :*

పినపాక నియోజకవర్గంలో పట్టభద్రుల ఓటర్లు 8,551 మంది ఉన్నారని, ఈ నెల 27న జరగనున్న నల్గొండ, ఖమ్మం, వరంగల్ పట్ట భద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా పినపాక నియోజకవర్గంలో పట్టభద్రుల కోసం 11 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు మణుగూరు తహసీల్దార్ వి.రాఘవరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మణుగూరు మండలంలో 3 , అశ్వాపురం మండలంలో 2, బూర్గంపాడు మండలంలో 2, పినపాకలో1, కరకగూడెంలో1, గుండాలలో1, అళ్లపల్లిలో1 చొప్పున 11 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు, ఈ పోలింగ్ కేంద్రాల్లో మొత్తం 8,551 మంది పట్ట భద్రులు ఓటు హక్కు వినియోగించుకోనున్నారని తెలిపారు. ఇందులో మహిళలు 3609 మంది, పురుషులు 4942 మంది మొత్తం 8551 పట్ట భద్రుల ఓటర్లు ఉన్నారు. మణుగూరు మండలంలో ఏర్పాటు చేసి 239 పోలింగ్ కేంద్రంలో 981 మంది, 240 పోలింగ్ కేంద్రంలో 1043 మంది, 241 పోలింగ్ కేంద్రంలో 1068 మంది పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. అశ్వాపురం మండలంలో ఏర్పాటు చేసి 237 పోలింగ్ కేంద్రంలో 696 మంది, 238 పోలింగ్



కేంద్రంలో 573 మంది, బూర్గంపాడు మండలంలో ఏర్పాటు చేసిన 235 పోలింగ్ కేంద్రంలో 1091 మంది, 236 పోలింగ్ కేంద్రంలో 987 మంది, గుండాల మండలంలో ఏర్పాటు చేసిన 245 పోలింగ్ కేంద్రంలో447 మంది, ఆళ్లపల్లి మండలంలో ఏర్పాటు చేసిన 244 పోలింగ్ కేంద్రంలో 239 మంది, కరకగూడెం మండలంలో ఏర్పాటు చేసిన 243 పోలింగ్ కేంద్రంలో 598 మంది, పినపాక మండలంలో ఏర్పాటు చేసిన 242 పోలింగ్ కేంద్రంలో 828 మంది పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు.

## విద్యుదాఘాతానికి గురైన బాలుడు

*అశ్వాపురం,మే20,ప్రభాతవార్త.*



చిన్నారులు డాబాపై ఆడుకుంటున్న క్రమంలో ఏడేండ్ల బాలుడు విద్యుదాఘాతానికి గురైన ఘటన సోమవారం ఉదయం అమెర్దా గ్రామంలో జరిగింది. కుటుంబ సభ్యులు ప్రత్యక్ష సాక్షుల కథనంమేరకు అమెర్దా కాలనీకిచెందిన ఇరుగు నాగరాజు యేడేండ్ల చిన్నకుమారుడు విఘ్నేష్ తోటి చిన్నారులతో కలసి డాబాపై ఆడుకుంటున్న క్రమంలో 11కెవి విద్యుదాఘాతానికి గురై స్పృహతప్పి పడిపోవడంతో బాలుడ్ని వెంటనే భద్రాచలంలోని ఒ ప్రైవేటు హాస్పిటల్‌కు తరలించి వైద్యం అందిస్తున్నారు.ప్రస్తుతం బాలుడి పరిస్థితి నిలకడగా వున్నట్లు కుటుంబసభ్యులు తెలిపారు.కాలనీలోని ఇండ్ల పైకప్పులను తాకుతూ వెళ్తున్న 11కెవి విద్యుత్‌లైన్‌ను మార్చాలని పలుమార్లు విద్యుత్ అధికారులను వేడుకున్నా పట్టించుకోలేదని,ఇప్పటికైనా విద్యుత్ అధికారులు స్పందించి విద్యుత్‌లైన్‌ను మార్చి కాలనీవాసుల ప్రాణాలు కాపాడాలని కోరుతున్నారు.

## నేడు రాజీవ్‌గాంధీ 33వ వర్ధంతి

*అశ్వాపురం,మే20,ప్రభాతవార్త.*



భారత మాజీ ప్రధాని దివంగత రాజీవ్‌గాంధీ 33వ వర్ధంతిసభను మొండికుంటలోని రాజీవ్‌గాంధీ విగ్రహం వద్ద నిర్వహించనున్నట్లు కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య తెలిపారు. కాంగ్రెస్‌పార్టీ ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు హాజరై వర్ధంతిసభలో పాల్గొనాలని కోరారు.

## సైబర్ క్రైమ్‌పై అవగాహన

*మణుగూరు, ప్రభాతవార్త, మే20 :*



మణుగూరు పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలోని మణుగూరు ఏరియాలో ప్రజలకు సైబర్ క్రైమ్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మణుగూరు పోలీస్‌స్టేషన్ ఎస్సై మేడా ప్రసాద్ ప్రజలకు సైబర్ క్రైమ్ నేరాలపట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రశ్నించే గొంతును గెలిపిద్దాం

-మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు

*మణుగూరు, ప్రభాతవార్త, మే20 :*



పట్ట భద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రశ్నించే గొంతును గెలిపించాలని మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు కోరారు. ఆయన సోమవారం ఉదయం మణుగూరు మండల కేంద్రంలో జడ్పీ కో-ఎడ్యుకేషన్, మణుగూరు ఏరియా అంబేద్కర్ పార్కు, భద్రాద్రి స్టేడియంలో మార్నింగ్ వాక్ వచ్చినవారిని కలిసి ఈనెల 27న జరగనున్న వరంగల్, ఖమ్మం, నల్గొండ జిల్లాల పట్టు భద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డికి ఓట్లు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ముత్యంబాబు, నాగెల్లి వెంకటేశ్వర్లు, అక్కి నర్సింహారావు, వల్లభనేని వెంకటరమణ, ఏనిక ప్రసాద్, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## పర్ణశాలలో ఆటో యూనియన్ ఏర్పాటు

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



దుమ్ముగూడెం మండల పరిధిలోని పర్ణశాల గ్రామంలో శ్రీసీతారామ చంద్రస్వామి ఆటో యూనియన్ అడ్డాను సోమవారం నియమించారు. ఆటో యూనియన్ నాయకులు సమావేశం ఏర్పాట్లు చేసుకుని యూనియన్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్ష, కార్యదర్శులుగా పానుగంటి శ్రీనివాస్‌గౌడ్, సంతరవల్లి నాగేశ్వరరావులతో పాటు ఉపాధ్యక్షుడిగా పిల్లి సుబ్రహ్మణ్యం మరికొంతమంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలకు అనేకమంది యాత్రికులు, భక్తులు వస్తున్నారని, వారిని స్వామి వారి దర్శనం అనంతరం తమ గమ్యస్థానాలకు సురక్షితంగా చేర్చేందుకు ఆటో యూనియన్ కట్టుబడి ఉందని ఈ సందర్భంగా తెలిపారు.

## కార్యకర్తల కుటుంబానికి సీపీఎం ఎప్పుడు అండగా ఉంటుంది

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*



పార్టీలో పనిచేసే ప్రతి కార్యకర్త కుటుంబానికి సీపీఐ(ఎం) ఎల్లప్పుడు అండగా నిలుస్తుం దని భద్రాచలం నియోజకవర్గ కన్వీనర్ మచ్చ వెంకటేశ్వర్లు హామీ ఇచ్చారు. సోమవారం అనారోగ్యంతో మృతిచెందిన ఆ పార్టీ అశోక్‌నగర్ శాఖ కార్యదర్శి వనమ్మ భర్త అప్పల్‌రెడ్డి మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, కార్యదర్శి వర్గ సభ్యుడు బండారు శరత్‌బాబు, ఎర్రంశెట్టి వెంకట రామారావు, పారెల్లి సంతోష్‌కుమార్, నాదెండ్ల లీలావతి, మహిళా సంఘం పట్టణ కార్యదర్శి డి.సీతాలక్ష్మి, పట్టణ కమిటీ సభ్యులు జీవనజ్యోతి, సంద్ర భూపేంద్ర, ఎంపీఎస్ నారాయణ, తదితరులు నివాళులు అర్పించారు.

## ఘనంగా జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన వేడుకలు

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*

పట్టణంలో సినీ హీరో జూనియర్ ఎన్‌టీఆర్ జన్మదిన వేడుకలు సోమవారం ఎన్టీఆర్ ఫ్యాన్స్ ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ అజీమ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అజీమ్ అభిమానుల సమక్షంలో కేక్‌ను కట్ చేసిన అనంతరం మాట్లాడుతూ .. భద్రాద్రి రాముల వారి ఆలయంలో కుటుంబసభ్యుల పేరు మీద ప్రత్యేక పూజలు జరిపించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లభనేని చందు, ఎన్టీఆర్ అభిమాన సంఘం నాయకులు కోటి, పేరం రమేష్, శ్రీను, భూక్య రవి, మధు, తదితరులు పాల్గొన్నారు.

## కన్నులపండువగా రామయ్య కళ్యాణం

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*

భద్రా చలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం కన్నుల పండుగగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోక్త్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణీత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్ఛరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు. అదేవిధంగా చిత్తా నక్షత్రాన్ని పురస్కరించుకుని సుదర్శన హోమ కార్యక్రమాన్ని శాస్త్రయుక్తంగా నిర్వహించారు.

## బెస్ట్ అవైలబుల్ పాఠశాలలో ధరఖాస్తుల ఆహ్వానం

-ఐటిడిఏ పీవో ప్రతీక్‌జైన్

*భద్రాచలం ప్రభాతవార్త:*



2024-25 విద్యా సంవత్సరంకు గాను బెస్ట్ అవైలబుల్ పథకం ద్వారా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన అర్హులైన గిరిజన విద్యార్థులకు 3,5,8వ తరగతులలో ప్రవేశం కొరకు దరఖాస్తులను కోరుమన్నట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి పథకం నందు 3వ తరగతి(61) సీట్లు, 5వ తరగతికి (30) సీట్లు, 8వ తరగతికి(30) సీట్లుతో కలిపి 121 కలవని ఆయన అన్నారు. ఇట్టి ప్రవేశమునకు దరఖాస్తు ఫారములు సహాయ గిరిజన సంక్షేమ అధికారి దమ్మపేట, భద్రాచలం, ఇల్లందు కార్యాలయంల నుండి, డిడి ట్రైబల్ వెల్ఫేర్ ఐటీడీఏ భద్రాచలం కార్యాలయం నుండి పొందవచ్చునని, ఈ ఫారములకు విద్యార్ధి కులం, నివాసం, తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రూ.1,50,000 లోపు గ్రామీణ ప్రాంతాల వారు, రూ.2లక్షల లోపు పట్టణ ప్రాంతాల వారు కలిగి ఉన్న వార్షిక(మీసేవ) ధ్రువీకరణ పత్రాలు దరఖాస్తుకు జతపరిచి వచ్చేనెల జూన్ 6వ తేదీ లోపు, ఉపసంచాలకులు, గిరిజన సంక్షేమ శాఖ, ఐటీడీఏ భద్రాచలం కార్యాలయం నందు సమర్పించవలెనని, ఈ ప్రవేశంనకు ఎంపిక లాటరీ పద్ధతిలో 12 జూన్ ఐటీడీఏ భద్రాచలం కార్యాలయం నందు నిర్వహించబడునని ఆయన అన్నారు. కావున ఆసక్తిగల గిరిజన విద్యార్థులుపైన తెలిపిన గడువు తేదీలోపు తమ దరఖాస్తులను గిరిజన సంక్షేమ శాఖ, ఐటీడీఏ భద్రాచలం కార్యాలయం నందు మాత్రమే సమర్పించాలని ఆయన తెలిపారు.

# తీన్మార్ మల్లన్న ఒక బ్లాక్‌మెయిలర్...

-కాంగ్రెస్ దొంగలకు,దోపిడిదారులకు టికెట్ ఇచ్చింది- సీఎం హామీలన్నీ నీటిమూటలే
-ప్రశ్నించే గొంతును చట్టసభల్లోకి పంపుదాం
-రైతులను, నిరుద్యోగులను, ప్రజలను మోసం చేసింది కాంగ్రెస్ : మాజీ మంత్రి కేటీఆర్




ఇల్లందు,అర్బన్,మే, ప్రభాతవార్త20:
గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేస్తున్న తీన్మార్ మల్లన్న ఒక బ్లాక్ మెయిలరని,పార్టీలు మార్చుతు మీడియా పేరిటభయభంత్రాలకు గురిచేస్తున్న వక్తి అని బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రి కేటీఆర్ తీవ్రంగ విమర్శించారు. సోమవారం జేకే సింగరేణిగ్రౌండ్ నందు నిర్వహించిన ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారసభలో ముఖ్యఅతిదిగా హాజరైన కేటీఆర్ మాట్లాడుతూ, అసెంబ్లి ఎన్నికల్లో అమలకు సాద్యంకాని హామీలను ఇచ్చిన కాంగ్రెస్ అదికారంలోకి వచ్చాక ఒక్క హామీనికూడా అమలు చేయలేదన్నారు .రైతురుణ మాఫీ,రైతుబంధు,2లక్షల ఉద్యోగాల భర్తీ,నిరుద్యోగభర్తీ హామీల్లో ఒక్కటి కూడా అమలు చేయలేదన్నరు.కేవలం మా తప్పిదం మూలనే ఓటమి పాలైయ్యమాన్నారు.చేసిన పనులు,సకాలంలోచేయాల్సిన పనులను కుడా చేయకపోవటం,కాంగ్రె తప్పుడు ప్రచారం,ఆరు గ్యారెంటీలు, వంటి వాటికి అకర్షితులై ఒట్లు వేశారన్నారు.నేడు అ హామీలనుఒక్కటి కూడా నేరవేర్చలేదన్నారు.

కేంద్రంతో కుమ్మకైన కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణిని అమ్మెయాలని చూస్తుందన్నారు. తాము నోటిఫికేషన్లు ఇచ్చిపరిక్షలు నిర్వహిస్తే వాటీని తామే నిర్వహిం చామని గొప్పలు చెప్పుకుంటున్నారన్నారు.నాట్లు వేసేముందు రైతుబందు ఇవ్వాల్సిన ప్రభుత్వం కోతల నాటికికూడా అందించలేదన్నారు.ఒక్క నోటిఫికేషన్ కూడా ఇప్పటి వరకు విడుదల చేయలేదన్నారు.ఈ సమస్యలను పరిష్కరించాలంటే ప్రశ్నించే గొంతునుచట్ట సభల్లోకి పంపించాలన్నారు.ఇందు కోసం విద్యావంతుడైన ఎనుగుల రాకేష్‌రెడ్డిని చట్ట సభలోకి పంపించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి సత్యవతిరాథోడ్, ఎంపీ రవిచంద్ర,మాజీ ఎమ్మెల్యేలు హరిప్రియ, రేగకాంతరావు, మహబుబాద్‌జెడ్పీ చైర్‌పర్సన్ బిందు,నాయకులు, దిండిగాల రాజేందర్,కౌన్సిలర్లు,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## సంచలనం సృష్టించిన హత్య కేసులో గుట్టు చప్పుడు కాకుండా అరెస్టులు...?

తల్లాడ, మే 20, ప్రభాతవార్త



సంచలనం కలిగించిన హత్య కేసులో ఇద్దరు నిందితులను పోలీస్‌లు గుట్టు చప్పుడు కాకుండా రిమాండ్‌కు తరలించారు. రెండు రోజుల క్రితం గోపాలపేటలో జన్మనిచ్చిన తల్లిని, ఇద్దరు కుమార్తెలను దారుణంగా హత్య చేసిన నిందితుడిని పోలీస్‌లు రాచమర్యాదలతో రెండో రోజే రిమాండ్‌కు తరలించడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. హత్యలకు సూత్రధారిగా పిచ్చమ్మ కుమారుడు పిట్టల వెంకటేశ్వర్లు, ఆయనతో సహజీవనం చేస్తున్న గుదే త్రివేణిని వైరా సీఐ సాగర్ ఆధ్వర్యంలో రిమాండ్ చేశారు. ఏది ఏమైనా ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానం లేక నిందిత వైఖరో తెలియదు గాని పోలీస్‌లు అరెస్టు చేసిన తీరును చూసి పలువురు ముక్కున వేలేసుకుంటున్నారు. రిమాండ్‌కు సంబంధించి పోలీస్‌లు జర్నలిస్టులకు సమాచారం కూడా ఇవ్వకుండా రిమాండ్‌కు తరలించడం కొన్ని విమర్శలకు దారి తీస్తుంది.

## అన్నారుగూడెం అభివృద్ధిలో దొడ్డా కృషి అమోఘం



తల్లాడ, మే 20, ప్రభాతవార్త
అన్నారుగూడెం అభివృద్ధిలో దొడ్డా నారాయణ కృషి అమోఘం అని ఆయన తనయుడు ఎంపిపి దొడ్డా శ్రీనివాసరావు అన్నారు. సోమవారం నారాయణరావు 40వ వర్ధంతి సందర్భంగా ఆయన స్థూపానికి నివాళులర్పించారు. సుదీర్ఘ కాలం పాటు సర్పంచ్‌గా పనిచేసి, ప్రజలతో మమేకమయ్యారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కోవెల కృష్ణయ్య, గొడ్ల ప్రభాకర్, తుమ్మలపల్లి వెంకటేశ్వరరావు, మారెళ్ళ దేవేందర్, షేక్ నాగు, సైదా పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రైవేట్ వ్యక్తి బర్త్‌డే వేడుకలు

- స్వయంగా డాక్టర్లు, సిబ్బంది ఆధ్వర్యంలో కేక్ కటింగ్
- ఇదేం విడ్డూరం అంటున్న స్థానికులు



పాల్వంచ క్రైం, మే 20 - ప్రభాతవార్త:
నిరుపేదలకు మెరుగైన వైద్యసేవలు అందించాల్సిన వైద్యులు, సిబ్బంది ప్రభుత్వ ఆస్పత్రిలో ఏకంగా ఓ ప్రైవేట్ వ్యక్తి జన్మదిన వేడుకలు నిర్వహించారు. పాల్వంచ ప్రభుత్వ ఆస్పత్రిలో స్వయంగా డాక్టర్లు, నర్సులు అందరూ సమక్షంలో వారంతా కలిసి కేక్ కటింగ్ చేయించి సదరు వ్యక్తిని సన్మానించారు. అసలు ఉన్నతాధికారులు అయినా సరే, లేదా ఇతర నాయకులు ఎవరైనా సరే వారి పుట్టిన రోజు వేడుకలు ఆస్పత్రిలో చేయడం నిషేదం. అది నిబంధనలకు విరుద్దం. అయినా కానీ సదరు వ్యక్తికి ప్రభుత్వ ఆస్పత్రిలో దర్జాగా వేడుకలు జరగపడం పట్ల పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అయితే ఆయన ఏమన్నా ప్రభుత్వ ఉన్నతాధికారినా, లేక ఆస్పత్రిలో పెద్ద పోస్టులో ఉన్నాడా వీళ్లంతా కలిసి కేక్ కట్ చేసి సన్మానించడానికి అంటూ వైద్యులు, సిబ్బంది తీరును ఎండగడుతున్నారు. ఆరోగ్యం బాగోలేదని వెళ్తే సరైన సమయంలో చూడని వైద్యులు ఇప్పుడు పుట్టిన రోజు వేడుకలుజరుపుకోవడానికి సమయం దొరికిందా అంటున్నారు. ఉన్నతాధికారులు, కలెక్టర్ స్పందించి డాక్టర్లు, సిబ్బందిపై యాక్షన్ తీసుకోవాలని కోరుకుంటున్నారు.

## ఆసుపత్రులలో నార్మల్ డెలివరీలు చేయాలి

వలిగొండ ప్రభాతవార్త:
జిల్లాలోని అన్ని ప్రైవేటు మెట్నరరీ ఆసుపత్రులలో మొదటి కాన్పులో తప్పని సరిగా నార్మల్ డెలవరీలు చేయాలని డిప్యూటీ డీఎంహెచ్ఓ యశోద అన్నారు. డీఎంహెచ్ఓ ఆదేశానుసారం ప్రభుత్వ నిబంధనలను పాటించడానికి ఆసుపత్రులను తనిఖీ చేయడం జరుగుతుంది.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## ముమ్మరంగా ఉపాధి హామీ పనులు

నర్సరీని పరిశీలించిన ఎంపీడీవో రవీందర్



కామేపల్లి, మే 20 ప్రభాతవార్త:
కామేపల్లి మండలం బర్లగూడెం పంచాయతీలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు ముమ్మరంగా సాగుతున్నాయి.కూలీలు, ముఠామేస్త్రిల భాగస్వామ్యంతో చెరువులు, చెక్ డ్యాంలలో పూడికతీత పనులు కొనసాగుతున్నాయి.సుమారు 500 మంది కూలీలు పనుల్లో పాల్గొంటున్నారు.అట్టి పనులను ఎంపీడీవో జి.రవీందర్ సోమవారం క్షేత్రస్థాయిలో పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు.పనుల నిర్వహణ, కూలీల భాగస్వామ్యం, ఉపాధి పనులతో చేస్తున్న అభివృద్ధి,





కూలీలకు ఉపాధి అవకాశాలు, పని ప్రదేశంలో కల్పిస్తున్న సదుపాయాలు, వేతనాల చెల్లింపు తదితర అంశాలను ఎంపీడీవో రవీందర్ ఫీల్డ్ అసిస్టెంట్ మాలోత్ రాజేష్ నాయక్, పంచాయతీ సెక్రెటరీ రాజేష్ లను అడిగి తెలుసుకోవడం జరిగింది.నర్సరీ ని కూడా సందర్శించి మొక్కల పెరుగుదలకు చేపడుతున్న చర్యలను పరిశీలించారు.ఉపాధి హామీ పథ
కాన్ని కూలీలు సద్వినియోగం చేసుకోవాలని, ప్రభుత్వం అందిస్తున్న వేతనం, సదుపాయాలను వినియోగించుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ డేవిడ్ రాజు, మేట్లు మోహన్, గాంధీ, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## సామాజికవేత్త పరమేష్ గౌడ్‌కు గ్లోబల్ ఐకాన్ అవార్డు

రాజాపేట ప్రభాతవార్త:




రాజాపేట మండలం బేగంపేట గ్రామానికి చెందిన సామాజికవేత్త, ఫౌండేషన్ వ్యవస్థాపకులు జెల్ల పరమేష్‌కి గ్లోబల్ ఐకాన్ అవార్డుతో సత్కరించారు. సోమవారం ఇట్టి అవార్డును ఆయనకు అందించి ప్రత్యేకంగా అభినందించారు. ఆయన చేస్తున్న సామాజిక సేవను గుర్తించి రవీంద్రభారతిలో మంజునాథ ఫౌండేషన్



మూడవ వార్షికోత్సవం సందర్భంగా ప్రతిష్ఠాత్మక గ్లోబల్ ఐకాన్ అవార్డు 2024 ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య, దైవజ్ఞ శర్మ, సినీ హీరో సుమన్ తదితరులు పరమేష్‌ని సన్మానించి అవార్డు అందజేసి గౌరవించారు. ఈ సందర్భంగా అన్ని వర్గాల వారు, అన్ని పార్టీ ప్రముఖులు, రాజాపేట మండల జర్నలిస్టులు అధ్యక్షులు ఉప్పల రమేష్, జెల్ల పరమేష్‌ను ప్రత్యేకంగా అభినందించారు.

# హస్తం గూటికి దేశం తమ్ముళ్ళు- ముష్టిబండలో టిడిపీ క్లీన్ స్వీప్

## ప్రజారంజక పాలనకు ఆకర్షితులై ఎంఎల్ఏ సమక్షంలో భారీ చేరికలు





*దమ్మపేట రూరల్ , ప్రభాతవార్త :*

ప్రజారంజక పాలనకు ఆకర్షితులై నేడు అనేక గ్రామాలలో వివిద పార్టీలనుండి సీనియర్ రాజకీయ నాయకులు, యువత కాంగ్రెస్ వైపు మొగ్గుచూపుతున్నారని, అదే క్రమంలో మండలంలోని ముష్టిబండ గ్రామంలో ఉన్న తెలుగుదేశం పార్టీకి చెందిన సీనియర్ నాయకులు, అపార అనుభవం కలిగి దాదాపుగా 1983 నాటి నుండి తెలుగుదేశం పార్టీ తప్ప ఇతర పార్టీవైపు కన్నెత్తి చూడని నాయకులు సోమవారం అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈ ఘటనతో ఏళ్ళతరబడి పునాదులు వేసుకున్న తెదేపా ఈ గ్రామంలో మొత్తంగా క్లీన్ స్వీప్ చేయబడినట్లు రాజకీయ పరిశీలకులు వెల్లడిస్తున్నారు. వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు కు అత్యంత ప్రీతిపాత్రమైన ముష్టిబండ లో నేటికి తెలుగుదేశం పార్టీ క్లీన్ స్వీప్ కావడం ఒక ఎత్తైతే, ఆనాడు తుమ్మల నాగేశ్వరరావు కాంగ్రెస్ పార్టీలోకి చేరుతున్న సమయంలో కూడా ఈ ప్రాంత దేశం నాయకులు తెలుగు జెండాను వీడకపోవడం తెలుగు దేశం పార్టీపై ఉన్న అభిమానాన్ని మరొక్కసారి రుజువు చేసిందని చెప్పుకోకతప్పదు. నియోజకవర్గంలో దేశం భాధ్యులు ఎవరూ కూడా పార్టీని పట్టించుకోకపోవడం, జిల్లా దేశం నేతలు ఏ పార్టీకి మద్దతు ఇస్తున్నారో స్పష్టమైన వైఖరిని తేల్చకపోవడం వంటి పలు రాజకీయ సమస్యల వల్లనే పార్టీని వీడి హస్తం గూటికి చేరదల్చుకున్నట్లు కొందరు నాయకులు బహిర్గతం కావడం విశేషం.

**" సమిష్టిగా పనిచేద్దాం - ప్రజల సమస్యలను పరిష్కరిద్దాం." :. -ఎంఎల్ఏ జారె**

ముష్టిబండ లో దాదాపుగా 50 కుటుంబాలు హస్తం గూటికి చేరిన క్రమంలో ముక్యఅతిధులుగా విచ్చేసిన శాసనసభ్యులు జారె ఆదినారాయణ మాట్లాడుతూ " ఏ పార్టీలనుండి ఎవరొచ్చారన్నది కాదు ముఖ్యం, సమిష్టిగా పనిచేద్దాం, ప్రజా సమస్యలను పరిష్కరిద్దాం " అంటూ నూతనంగా హస్తం గూటికి చేరిన పలువురు నాయకులను, కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. ముందుగా కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఎవరి ప్రమేయం లేకుండా , తామంతట తాముగానే ప్రజారంజక పాలనకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలోకి చేరినట్లు వారి మాటల ద్వారానే తెలుసుకున్నారు. అనంతరం ఎంఎల్ఏ జారె కు శాలువాతో సత్కరించారు. వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించిన విధంగానే స్థానికంగా ఉన్న కాంగ్రెస్ నాయకులకు ఎటువంటి అభ్యంతరాలుగానీ, రాజకీయ ద్వేషాలు గానీ లేనప్పుడు ఎవరినైనా పార్టీలోకి తీసుకునే అవకాశం ఉందన్నట్లుగానే , ఏప్రాంతంలో వారికి ఆ ప్రాంతంలోనే సమావేశాలు ఏర్పాటు చేసి పలువురు రాజకీయ సీనియర్ల మధ్యనే పార్టీలోకి తీసుకోవడం జరుగుతుందని మరొక్క సారి స్పష్టం చేశారు. అలాగే పార్టీలోకి వచ్చిన వారందరూ ఆయా పరిసర ప్రాంతాలలో స్థానికంగా ఉన్న ప్రజా సమస్యల పట్ల స్పందిస్తూ, ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలని కోరారు. ఏదైనా మేజర్ సమస్యలు వచ్చినప్పుడు తనదృష్టికి తీసుకురావాలని సూచించారు. ముందు వచ్చినా, వెనుక వచ్చినా కష్టపడే వారిని పార్టీ తప్పకుండా గుర్తిస్తుందన్నారు. పార్టీలో చేరిన వారిలో నందమూరి సూర్యారావు, నాగు, కూకలకుంట మాధవరావు, చందా సుబ్బారావు, మోరంపూడి జోగారావు, జోనెబోయిన శ్రీనివాసరావు యాదవ్, కూకలకుంట రమేష్, తదితరులు ఉండగా, కార్యక్రమంలో ఎంపిపి ప్రసాద్, కోపరేటివ్ చైర్మన్ ఎల్లిన రాఘవరావు, కొయ్యల అచ్యుతరావు, సత్యప్రసాద్, ఎరగొర్ల రాధాకృష్ణ, కె.వి.సత్యనారాయణ, చిన్నశెట్టి యుగంధర్, పగడాల రాంబాబు, కక్కిరాల రమేష్, కందుల వెంకటేశ్వరరావు, శ్రీరాముల ప్రసాద్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా బీరప్ప, కామరతిల వివాహం

*అన్నపురెడ్డిపల్లి, మే 20, ప్రభాతవార్త*

గత మూడు రోజులుగా మండల పరిధిలోని పెంట్లం గ్రామంలో జరుగుతున్న కురుమల ఆరాద్య దైవం బీరప్పస్వామి జాతర సోమవారంతో ముగిసింది. గ్రామంలోని మహిళలు బోనాలు సమర్పించిమొక్కులు తీర్చుకున్నారు. మద్యాహ్నాం బీరప్ప, కామరతిల వివాహం ఘనంగా నిర్వహించారు. స్థానికశాసన సభ్యులు జారే ఆదినారాయణ ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈఉత్సవాలలో ఒగ్గు కళాకారుల కథలు, బీరడోళ్ళ దరువులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సాయంత్రంగ్రామ పురవీధులలో ఊరేగింపుగా స్వామివారు భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులకు ఇబ్బందులుకలుగకుండా కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేశారు.



# కొండూరులో వరి ధాన్యాన్ని వేగవంతం చేయాల్సిందే

### -సమస్యను పరిష్కరించాలని కలెక్టర్ కోరిన జడ్పీ చైర్మన్ సందీప్ రెడ్డి

*గుండాల ప్రభాతవార్త:*



వస్తా కొండూరు గ్రామంలో పేరుకపోయిన దాన్ని రాశులను తక్షణమే కొనుగోలు చేయాలని జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి అన్నారు. సోమవారం అయిన గుండాల మండల వస్తా కొండూరు గ్రామంలోని పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. రోజుల తరబడి ధాన్యం తూకాలకు నోచుకోకపోవడంతో ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ ధాన్యం మొలకెత్తే ప్రమాదం దాపురించిన తమ గోడు పట్టించుకునే నాధుడే కరవయ్యారని పలువురు రైతులు జిల్లా జడ్పీ చైర్మన్ ముందు కన్నీళ్లపర్వతం అయ్యారు. తక్షణమే స్పందించిన జడ్పీ చైర్మన్ వస్తా కొండూరు కొనుగోలు కేంద్రంలో చోటుచేసుకుంటున్న ధాన్యం కొనుగోళ్లలో జరుగుతున్న జాప్యంతో పాటు చోటు చేసుకుంటన్న అవకతవకలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయన జిల్లా కలెక్టర్‌కు ఫోన్ ద్వారా కోరారు. ఈ గ్రామంలో సుమారుగా 30 లారీల ధాన్యం కొనుగోలు కేంద్రంలోకి తెచ్చి నెలల తరబడి తూకాల కోసం రైతులు పడిగాపులు కాస్తున్న పట్టించుకోవడం లేదంటూ జడ్పీ చైర్మన్ జిల్లా కలెక్టర్‌కు వివరించారు. దీనికి స్పందించిన కలెక్టర్ సమస్యను తక్షణమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఆరుగాలం చెమటోడ్చి పండించిన ధాన్యాన్ని సకాలంలో తూకాలు వేయడం ఒక ఎత్తు అయితే తూకం వేసిన ధాన్యాన్ని మిల్లులకు ఎగుమతి చేయలేక మరోవైపు అయితే పంపిన ధాన్యాన్ని దిగుమతి చేసుకోవడానికి మిల్లర్లు సవాలక్ష కొరివిలు పెడుతున్నారని పలువురు రైతులు జడ్పీ చైర్మన్‌కు వివరించగా సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. యాదాద్రి జిలాల్లోనే అత్యధికంగా గుండాల మండలంలోని వస్తా కొండూరు గ్రామంలో ధాన్యాన్ని తూకం వేయాల్సిన పరిస్థితి నెలకొన్న కొనుగోలు కేంద్రాల నిర్వహకులు పట్టించుకోవడం లేదంటూ ఆయనే ఆగ్రహం వ్యక్తం చేశారు. ధాన్యం కొనుగోళ్లలో రాజకీయ పక్షపాతం చూపిస్తే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని జడ్పీ చైర్మన్, జిల్లా కలెక్టర్‌ను కోరారు. ఆయన వెంట మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్, మాజీ జెడ్పిటిసి మందడి రామకృష్ణ రెడ్డి, మండల పరిషత్ వైస్ చైర్మన్ మహేశ్వరం మహేందర్ రెడ్డి, నాయకులు పిట్టల పూర్ణచందర్, శ్రీనివాస్ రెడ్డి, రాగం సోమన్న తదితరులు పాల్గొన్నారు.




## అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి

## భారీ మెజార్టీ ఓట్లతో మల్లన్నను గెలిపించాలి

*దమ్మపేట,ఏజెన్సీ,మే,20,ప్రభాతవార్త ;*

ఈనెల 27 తేదిన జరిగే ఖమ్మం,వరంగల్,నల్గొండ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్ధి తీన్మార్ మల్లన్నను భారీ ఓట్ల మెజారీటితో గెలిపించాలని మండల కాంగ్రెస్ నాయకులు కె.వి.సత్యనారాయణ అన్నారు.ఈ సందర్బంగా కె.వి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోనికి రావడానికి తీన్మార్ మల్లన్న ఎంతగానో కృషిచేశారని అటు వంటి వ్యక్తిని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్ధిగా గెలిపించుకోవాలన్నారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు సమన్వయంతో పనిచేసి గ్రాడ్యుయేట్ ఓటర్లను ప్రత్యక్షంగాకలిసి కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న,చేయబోతున్న సంక్షేమ పధకాలను వివరించి ఓట్లు సాధించేలా కృషి చేయలన్నారు.ప్రశ్నించే గోంతుక చట్టసభల్లో ఉంటే నిరుద్యోగ యువతకు మేలు జరుగుతుందని చదువుకున్న విద్యవంతులు, నిరుద్యోగులు, ఉద్యోగులు అందరు తీన్మార్ మల్లన్నను భారీ మెజారీటితో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## తీన్మార్ మల్లన్న విజయాన్ని కాంక్షిస్తూ పట్టభద్రులతో సమావేశం

*దమ్మపేట రూరల్ ,మే 20 ప్రభాతవార్త :*

ఖమ్మం ,వరంగల్, నల్గొండ జిల్లాల పట్టభద్రుల ఎం.ఎల్.సి ఎన్నికల్లో కాంగ్రెస్ , మిత్ర పక్షాలు బలపరిచిన అభ్యర్ధి (తీన్మార్ మల్లన్న ) చింతపండు నవీన్ విజయాన్ని కాంక్షిస్తూ నియోజక వర్గ వ్యాప్తంగా ఉన్న పట్టభద్రులతో నేడు స్థానిక శాసనసభ్యులు జారె ఆదినారాయణ సమక్షంలో గండుగులపల్లిలోని తన క్యాంపు కార్యాలయం వద్ద సమావేశం ఏర్పాటు చేసినట్లు ఎంఎల్ఏ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ప్రజా గొంతుక, ప్రశ్నించే స్వభావం ఉన్న సీనియర్ పాత్రికేయుడు, ఎంఎల్సి అభ్యర్ధి చింతపండు నవీన్ హాజరుకానున్నట్లు ఎంఎల్ఏ తెలిపారు. ఈ నెల 27 న జరగనున్న పట్టభద్రుల ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకొని మల్లన్నకు విజయం చేకూర్చాలని కోరుతూ నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న పట్టభద్రులందరిని దాదాపుగా 3500 మందితో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు ఎంఎల్ఏ తెలిపారు. సకాలంలో గ్రాడ్యుయేట్స్ అందరూ హాజరు కావాలని అదేవిధంగా కాంగ్రెస్ నాయకులు, అభిమానులు కార్యకర్తలు పాల్గొనాలని ఎంఎల్ఏ పిలుపునిచ్చారు.

## సొసైటీ ద్వారా జీలుగు విత్తనాలు పంపిణీ

### సొసైటీ అధ్యక్షులు: ఎల్లిన రాఘవరావు

*దమ్మపేట, మే 20 ప్రభాతవార్త:*



దమ్మపేట విశాల సహకార పరపతి సంఘం ద్వారా రైతులకు త్వరలో జీలుగు విత్తనాలు పంపిణీ చేయడం జరుగుతుందని సొసైటీ అధ్యక్షులు ఎల్లిన రాఘవరావు పేర్కొన్నారు. సోమవారం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ మండలంలోని రైతులకు సబ్సిడీపై జీలుగు, పిల్లి పెసర, జనుము విత్తనాలు పంపిణీ చేసేందుకు గాను చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఇందుకు గాను ప్రస్తుతం వాటిని టెస్ట్‌కు పంపడం జరిగిందని రెండు, మూడు రోజుల్లో టెస్ట్ రిపోర్టు వస్తుందని తదనంతరం రైతులకు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.

# రైతులకు అందుబాటులో సబ్సిడీతో జీలుగు విత్తనాలు

## పచ్చి రొట్టేతో అధిక దిగుబడులు సాధించవచ్చు
## మండల వ్యవసాయ అధికారి ఉమామహేశ్వర్ రెడ్డి



**కారేపలి, మే 20, ప్రభాతవార్త :** సింగరేణి మండలం లో రైతులకు అందుబాటులో సబ్సిడీతో జీలుగు విత్తనాలు సహకార సంఘం ద్వారా అందజేస్తున్నామని మండల వ్యవసాయ అధికారి ఉమామహేశ్వర్ రెడ్డి అన్నారు మండల కేంద్రమైన కారేపల్లిలో సోమవారం మాట్లాడుతూవ్యవసాయ శాఖ ద్వారా 60 శాతం రాయితీపై వచ్చినట్ల విత్తనాలు రైతులకు అందుబాటులో ఉంచి అందజేయడం జరుగుతుందని అన్నారు ఆధునిక వ్యవసాయం రైతన్నకు లాభాలు తెచ్చినా, భూమి తల్లికి మాత్రం తీరని నష్టాన్ని కలిగిస్తుందన్నారు సంప్రదాయ సాగువల్ల భూసారం క్రమంగా తగ్గిపోతు అధిక దిగుబడులే లక్ష్యంగా రసాయన ఎరువుల వాడకం నేల స్థితిగతులనే మార్చేస్తుందని తెలిపారు నేలల్లో చౌడు శాతాన్ని పెంచడంతో పాటు సహజ లక్షణాలనూ దెబ్బ తీస్తున్నది. ఫలితంగా నీటిని నిల్వ చేసుకొనే సామర్థ్యాన్ని సాగుభూమి క్రమంగా కోల్పోతున్నది. విశృంఖల రసాయన వినియోగాన్ని తగ్గించుకోకుంటే భమిష్యత్తులో భారీమూల్యం చెల్లించాల్సి వస్తుందని హెచ్చరించారు. అందుకే, రైతులు భూసారాన్ని పరిరక్షించడంతోపాటు సాగులో సహజసిద్ధ ఎరువులను వాడేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టింది. ఇందుకోసం అన్నదాతలకు అవగాహన కల్పిస్తుందన్నారు పచ్చిరొట్ట పైర్లలో ఎక్కువ భాగం పుష్పజాతికి చెందినవే, కాబట్టి, ఈ మొక్కల వేళ్లలోని బొడిపెలద్వారా గాలిలోని క్లిష్ట నత్రజనిని స్థిరీకరిస్తాయన్నారు. ఎకరానికి 25 నుండి 50 కిలోల లభ్య నత్రజనిగా స్థిరీకరించడంలో తోడ్పడతాయని తెలపారుసూక్ష్మ పోషక పదార్థాల లోపాలు రాకుండా చేయడంతో పాటు పైర్ల వేర్లు లోతుగా చొచ్చుకెళ్లి భూమి అడుగున తయారయ్యే గట్టి పోరలను తొలగిస్తాయన్నారు ఫలితంగా నేలలో అదృశ్యంగా ఉన్న అనేక పోషకాలను లభ్యరూపంలోకి మారుస్తాయన్నారు చౌడు భూముల పునరుద్ధరణకు ఎంతో దోహదం చేస్తాయన్నారు స్థానిక కారేపల్లి సొసైటీ నందు ఎనిమిది వందల బ్యాగులు అనగా 28 టన్నుల జిలుగులు అందుబాటులో ఉన్నాయాని వరి మరియు మిరప రైతులు దుక్కిలోలో ముందుగా పచ్చిరొట్ట ఎరువులను పెంచి వాటిని భూమిలో కలియ దున్నటంవలన భూసారం పెరిగి తే పెరుగుతుందని తద్వారా అధిక దిగుబడులు వచ్చే అవకాశం ఉందన్నారు మండల రైతులందూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈవో హనుమంతురావు సొసైటీ సిబ్బంది వ్యవసాయ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కోవర్ట్ ఎమ్మెల్సీ తాతా మధు

## తాతా మధు తీరుతోనే వైరాలో ఓటమి- పార్టీ వ్యతిరేకులను సస్పెండ్ చేయాలి



**కారేపల్లి, మే 20,, ప్రభాతవార్త :** కాంగ్రెస్ కోవర్టగా బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షలు తాతా మధు పని చేస్తున్నాడని మాజీ దిశకమిటీ సభ్యులు లాకావత్ లక్ష్మన్, మాజీ సర్పంచ్ గుగులోత్ సక్రులు ఆరోపించారు. సోమవారం కారేపల్లిలో జరిగిన ముఖ్య నేతల సమావేశంలో వారు మాట్లాడుతూ ఆసెంబ్లీ ఎన్నికలలో తాను కోరుకున్న వ్యక్తి వైరా అభ్యర్థి కాలేదనే అక్కసుతో బానోత్ మదన్‌లాల్ ఓటమికి తీవ్ర కృషి చేశారన్నారు మదన్‌లాల్‌కు ఓటు వేయవద్దని మధు తన ముఠా నాయకులతో గ్రామ శాఖ అధ్యక్షలకు ఫోన్ చేయించారని అన్నారు పార్లమెంట్ ఎన్నికలలో పార్టీ పంపిన పైకాన్ని కారేపల్లి మండలానికి రాకుండా తాతా మధు అడ్డుకున్నారని పేర్కొన్నారు బూత్ కమిటీ ఖర్చుల పైకాన్ని ఎంపీపీ శంకుతల, మాజీ సర్పంచ్‌లు కిషోర్, బానోత్ కుమార్ లు కామేపల్లిలో దాచి కార్యక్రర్తలకు అగ్రహానికి గురైన మాట వాస్తవం కాదా ఆని ప్రశ్నించారు. బీఆర్ఎస్‌ను వీడిన మాజీ ఎమ్మెల్యే లావుడ్యా రాములు నాయక్ వెంటే ఉంటామని రహస్య మీటింగ్‌లు పెట్టుకున్నారని మండల ప్రజలు వీరి నాటకాన్ని గమనిస్తున్నారన్నారు. పార్టీకి విధేయుడిగా ఉన్న బానోత్ మదన్‌లాల్ పైనే అసత్యప్రచారాలు చేయిస్తూ కార్యకర్తలను గందరగోళంకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో బీఆర్ఎస్ ప్రభుత్వ పథకాలు, కేసీఆర్ ఆలోచన విధానాన్ని ఏనాడు వివరించలేదన్నారు జిల్లాలో బీఆర్ఎస్ మనుగడకు ప్రమాదకరంగా మారిన జిల్లా అధ్యక్షులగా తాతా మధును పార్టీ నుండి సస్పెండ్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మూతి కోటేశ్వరరావు, గుగులోత్ జుంకీలాలఉపాల్గొన్నారు.

# భగవద్గీత కంఠస్త పోటీల్లో వైరా మహిళలకు గోల్డ్ మెడల్






**వైరా, మే20,ప్రభాతవార్త:** వైరాకు చెందిన రాయపూడి రజిని, సునీత , వేముల ఫణి, అనుమోలు కృష్ణవేణి కంఠస్త పోటీల్లో గోల్డ్ మెడల్ వరించింది. కర్ణాటక రాష్ట్రం మైసూర్‌లోని గణపతి సచ్చిదానంద దత్తపీఠం ఆశ్రమం వారు ప్రపంచవ్యాప్తంగా నిర్వహించిన భగవద్గీత కంఠస్త ఆన్‌లైన్ టెలిగ్రామ్ ప్రోగ్రామ్ పోటీల నిర్వహణలో 18 అధ్యాయాల నుండి 25 నిముషాలలో వారు అడిగిన 150 శ్లోకాలు ఉచ్చారణ దోషాలు లేకుండా కళ్లమూసుకొని ఏ అధ్యయనం అడిగిన దారాళంగా భగవద్గీతలోని శ్లోకాలను కంఠస్తముతో చెప్పడంలో గోల్డ్ మెడల్ సాధించారు. ఈ పోటీల్లో 810 మంది వివిధ దేశాల, రాష్ట్రాల నుండి పాల్గొన్నారు. భగవద్గీతలోని శ్లోకాలను ఎక్కడ అడిగిన తడబడకుండా దారాళంగా చెప్పి విజయానికి కారణమయ్యారు. 25 నిముషాల్లోనే 18 శ్లోకాలను ఆన్‌లైన్‌లో అడిగిన ప్రతి దానికి కళ్ళుమూసుకొని సమాధానం చెప్పడం అంటే సామాన్యమైన విషయం కాదు. కర్ణాటకలోని మైసూర్‌లో గోల్డ్‌మెడల్ అందుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాకు శిక్షణలో నేర్పిన భగవద్గీత పాటలు ప్రారంభంలో నోరు తిరగక చాలా ఇబ్బంది అనిపించింది. ఒకటికి నాలుగు సార్లు పాటలు వినకుంటూ ప్రయత్నం ఆపకుండా ఎలాగైనా గోల్డ్‌మెడల్ సాధించాలని పట్టుదలతో భక్తి శ్రద్ధలతో నేర్చుకున్నామని అన్నారు. భగవద్గీత కంఠస్త పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించిన రాయపూడి రజిని, దోనేపూడి సునీత అనుమోలు కృష్ణవేణి , వేముల ఫనికుమారిలను గీతా పారాయణం నిర్వాహకురాలు కొప్పురావు ఝాన్సి రాణి సభ్యులు మిట్టపల్లి మంజుల, మిట్టపల్లి పద్మజ, రంగా సుశీల, నాగుబండి పద్మజ, రాయల విజయలక్ష్మి, శ్రీదేవి, సరోజిని, కల్పన, శ్రీలక్ష్మి, రాఘవమ్మ, నీలిమ, కస్తూరి, కళావతి, ప్రసన్న తదితరులు అభినందనలు తెలియజేశారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

# చదువుతోనే ఉత్తమ భవిష్యత్తు: శ్రీకాంత్



**కొణిజర్ల, మే20,ప్రభాతవార్త:** ఉన్నత చదువులతోనే ఉత్తమ భవిష్యత్తు అని ప్రముఖ హుందాయ్ యాజమాన్యానికి చెందిన కేశా శ్రీకాంత్ పదో తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సన్మానించి నగదు బహుమతి అందించిన సందర్భంగా సోమవారం అన్నారు. 2023-24 విద్యా సంవత్సరంలో కొణిజర్ల మండల పరిధిలో గల పెద్దగోపతి జిల్లా పరిషత్ ఉన్నత



పాఠశాలలో ఇంచార్జి ఎండి ఇస్మాయిల్ అధ్యక్షతన అదే పాఠశాలలో పదో తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ప్రధమ స్థానం 9.2 జిపిఏ పాయింట్లు సాధించడమే కాక మండల స్థాయిలో ద్వితీయ స్థానంలో నిలిచిన రాయల స్రవంతికి రూ.30వేలు, అదే పాఠశాలలో 8.3 జిపిఏ సాధించి ద్వితీయ స్థానంలో నిలిచిన విద్యార్థులు గుండ్ల నిఖిత, మర్రి వర్షిణీలకు ఒక్కొక్కరికి రూ.12500లు చొప్పున పెద్దగోపతి గ్రామ వాస్తవ్యులైన ప్రముఖ హ్యుందాయ్ యాజమాన్యం కేశా సుభా చంద్రబోస్, కేశా శారదల యొక్క కుమారుడు కేశా శ్రీకాంత్ విద్యార్థులను సన్మానించి నగదు బహుమతి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాలలో 25% చదివితే ఇంటి వద్ద 75% చదువుకోవాల్సి ఉంటుందని, ఉత్తమంగా చదువుకుంటనే భవిష్యత్తు బాగుంటుందని, ప్రతి విద్యార్థి గొప్పగా చదువుకొని గొప్ప గొప్ప ర్యాంకులు సాధించాలని సూచించి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పాఠశాల ఇంచార్జి ఎండి ఇస్మాయిల్ మాట్లాడుతూ ఇదేవిధంగా భవిష్యత్తులో కూడా పాఠశాల అభివృద్ధికి సహాయ సహకారాలు అందించాలని కోరి కార్యక్రమ ధాతలకు కృతజ్ఞతాభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి వడ్డే రమాదేవి, మాజీ సర్పంచ్‌లు వడ్డే నారాయణరావు, నరసయ్య, దాసరి దానియేలు, గ్రామస్థులు వెంకటేశ్వర్లు, పెద్ద వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, షేక్ రంజాన్, కెవిఎల్.నరినసంహారావు, జిడిఎస్వి రమణ, వనమా శైలజ, భాగ్యలక్ష్మి, అంజనాదేవి, జుజ్జూరి రవి, రాంబాబు, మైబు, సన్మాన గ్రహీతల తల్లిదండ్రులు, తోటి విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ తగిలి రెండు పాడి గేదెలు మృతి



**వైరా, మే20,ప్రభాతవార్త:** వైరా రిజర్వాయర్ ఆనకట్ట సమీపంలో విద్యుత్ స్థంభం వద్ద ఎర్త్ వైర్ తగిలి రెండు సూడి గేదెలు మృతి చెందాయి. రాచబంటి పద్మ అనే రైతుకు రూ.1.50వేలు ఆస్తి నష్టం జరిగింది. విద్యుత్‌శాఖ అధికారుల నిర్లక్ష్యం వలనే గేదెలు మృతి చెందాయని ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వాలని రైతులు డిమాండ్ చేశారు.

# రాయల కుటుంబ సభ్యులను అప్యాయంగా పలకరించిన కేటీఆర్





తల్లాడ, మే 20, (ప్రభాతవార్త)

ఇటీవల మృతిచెందిన డిసిఎంఎస్ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రాయల శేషగిరిరావు కుటుంబ సభ్యులను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ పరామర్శించారు. ఈ సందర్భంగా రాయల కుమారులు రఘునందన్, రేవంత్‌లను ఆప్యాయంగా అలింగనం చేసుకుని పార్టీపరంగా కుటుంబానికి అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా శేషగిరిరావుకు గతంలో కరోనా వచ్చిందా అంటూ రాయల సతీమణిని ప్రశ్నించగా రెండు సార్లు వచ్చిందని, జవాబు ఇవ్వగా ఆ ప్రభావం కూడా ఉండవచ్చేమోనని అన్నారు. ఈ సందర్భంగా కుటుంబ యోగ క్షేమాలను గురించి అడిగి తెలుసుకున్నారు. అక్కడే ఉన్న ఎంపిపి దొడ్డా శ్రీనివాసరావును శేషగిరిరావుతో మీకు ఎప్పటి నుంచి పరిచయాలు ఉన్నాయని ప్రశ్నించగా ప్రత్యక్షంగా 20 సంవత్సరాలు, పరోక్షంగా 40 సంవత్సరాల నుంచి కలిసి ఉన్నామని తెలిపారు. ఈ సందర్భంగా శేషగిరిరావు తన తండ్రితో ఉన్న జ్ఞాపకాలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జట్పీటిసి దిరిశాల ప్రమీల, స్నానాల లక్ష్మీపురం మాజీ సర్పంచ్ దొడ్డా ఉషారాణి, మువ్వా మురళీ, కేతినేని చలపతిరావు పాల్గొన్నారు.

కార్యక్రమానికి ముందు మాజీ మంత్రి పువ్వాడ అజయ్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రతో కలిసి నివాళులర్పించారు.

## శేషగిరిరావు కుటుంబానికి ఆత్మస్థైర్యాన్ని ఇవ్వండి - మాజీ మంత్రి కేటీఆర్



తల్లాడ, మే 20, (ప్రభాతవార్త)

దివంగత రాయల శేషగిరిరావు జీవితాంతం రైతు సంక్షేమం కోసమే పాటుపడ్డారని మాజీ మంత్రి కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల శేషగిరిరావు మృతిచెందగా ఆయనకు నివాళులర్పించిన అనంతరం మాట్లాడుతూ శేషగిరిరావు కుటుంబంలో ఆత్మస్థైర్యం నింపడం కోసం ప్రతి ఒక్కరు ఆయన కుటుంబానికి అండగా ఉండాలని కోరారు. డిసిఎంఎస్ మాజీ చైర్మన్‌తో పాటు గతంలో అనేక పదవులు అనుభవించి రైతుల కోసమే పాటుపడ్డారని గుర్తు చేశారు. కేసీఆర్‌తో ఆయనకు దశాబ్దాల కాలంగా పరిచయాలు ఉన్నాయని, మంచి నాయకుడిని కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు క్షేమం కోసమే నిరంతరం పాటుపడిన శేషగిరిరావు మరణం తీరని లోటని, ఆ కుటుంబానికి ఆత్మస్థైర్యం ఇవ్వాలని కోరారు. కార్యక్రమానికి ఎంపిపి అధ్యక్షత వహించగా పువ్వాడ, వద్దిరాజు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేష్‌రెడ్డి పాల్గొన్నారు.

## గుర్తింపు లేని విద్యా సంస్థల్లో పిల్లలను చేర్పకండి : ఎంఈవో



సత్తుపల్లి, మే 20, (ప్రభాతవార్త):

ప్రభుత్వ గుర్తింపులేని లేని విద్యా సంస్థల్లో విద్యార్థులను చేర్పించితే అందుకు భవిష్యత్‌లో జరిగే నష్టానికి విద్యార్థుల తల్లిదండ్రులే బాధ్యత వహించాల్సి వస్తుందని సత్తుపల్లి మండల విద్యాశాఖ అధికారి రాములు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సత్తుపల్లి పట్టణంలో నిర్వహిస్తున్నటువంటి శ్రీ చైతన్య విద్యా సంస్థకు ఎటువంటి ప్రభుత్వ గుర్తింపు లేదనే విషయాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు గమనించాలని అన్నారు. గుర్తింపు లేని విద్యాసంస్థల వారు కరపత్రాలు పంచినా, పాఠశాలల పేరిట అడ్మిషన్లు తీసుకున్నా అట్టి వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జూన్ 12న పాఠశాలలు ప్రారంభమైన వెంటనే గుర్తింపులేని పాఠశాలలకు తాళం వేస్తామని ఎంఈవో రాములు తెలిపారు. ఇప్పటికే గుర్తింపులేని పాఠశాలలో అడ్మిషన్లు తీసుకుని ఉంటే ఆ తరువాత జరిగే నష్టానికి తల్లిదండ్రులే బాధ్యత వహించాల్సి ఉంటుందని ఎంఈవో రాములు అన్నారు.

## సత్తయ్య సేవలు మరువలేనివి

తుర్కపల్లి (ప్రభాతవార్త):

గ్రామీణ జిల్లా అధ్యక్షుడు సుబ్బూరు సత్తయ్య చేసిన సేవలు చిరస్మరణీయమని సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు అంబటి చెన్న కిష్టయ్య అన్నారు. సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం చందుపట్ల గ్రామానికి చెందిన ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మామ అగు సుబ్బూరి సత్తయ్య దశ దిన కార్యక్రమంలో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుడిపాటి మధుసూదన్ రెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ధనావత్ శంకర్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, వైద్యుల సంఘం తుర్కపల్లి మండల అధ్యక్షుడు పెండెం రవి, ఉపాధ్యక్షుడు కసిరబోయిన బాలయ్య, తొమ్మిటి అప్పారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గీతా మందిరంలో ముగిసిన బ్రహ్మోత్సవాలు



సత్తుపల్లి, మే 20, (ప్రభాతవార్త):

సత్తుపల్లి పట్టణంలోని గీతామందిరంలో గత 5 రోజులుగా జరుగుతున్నటువంటి బ్రహ్మోత్సవాలు సోమవారంతో ముగిశాయి. ఈ బ్రహ్మోత్సవాలలో భాగంగా యజ్ఞాచార్యులు శ్రీమాన్ ప్రతాపరం గిరిధరాచార్యులు, అ ర్చక స్వామి అమరవాది కృష్ణచైతన్య చార్యుల ఆధ్వర్యంలో ఆదివారం శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ పార్థ సారథి స్వామివారికి హోమం, మహా పూర్ణాహుతితో పాటు సాయంత్రం పుష్పయాగాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు గుడివాడ వీర రాఘవవెంకటేశ్వరరావు, ట్రస్ట్ కార్యదర్శి బాల లీలా కృష్ణారావు, నిర్వాహక కమిటీ చైర్మన్ ఏపూరి పురుషోత్తం, కార్యదర్శి తాడికొండ వెంకటేశ్వరరావు, ట్రస్టు గౌరవ అధ్యక్షులు కొత్తూరు ప్రభాకర్‌రావు, ఉపాధ్యక్షులు తిరునగరి వెంకట నర్సయ్య, చక్రధర్, నాగుబండి భాస్కరరావు, వనమా నరేష్, దాసరి రాఘవయ్య, నాగారపు సుబ్బారావు, సత్యవతి, పుష్పావతి, శారద, లక్ష్మీ, రత్నకుమారి, విజయ, ఝాన్సీరాణి, భగవత్ బంధువులు పాల్గొన్నారు.




సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్

## ఏబిపిపి కమిటీలో కాటేపల్లికి అరుదైన గౌరవం






కల్లూరు, మే 20, (ప్రభాతవార్త)

కల్లూరు పట్టణం మధిర రోడ్డులో నివాసముంటున్న కాటేపల్లి రజనీకాంత్‌కు అఖిలభారత అయ్యప్ప ధర్మ ప్రచార సభ (ఏబిపిపి) కమిటిని ఖమ్మం నగరంలో గల గోపాలపురంలోని అఖిల భారత అయ్యప్ప ధర్మ ప్రచార సభ ఏబిపిపి కార్యాలయంలో ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికల అధికారిగా తమిళనాడు నుండి పాండవన్ వెంకటేష్, రాష్ట్ర కోశాధికారి అయిన అబ్జర్వర్ బండి కట్ల శ్రీనివాసచార్యులు ఈ సభకు ముఖ్య అతిథులుగా వ్యవహరించారు. ఏబిపిపి కమిటి ఖమ్మం జిల్లా అధ్యక్షులుగా కాటేపల్లి రజనీకాంత్ రెండో సారి జిల్లా అధ్యక్షులుగా ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. నా సేవలను గుర్తించి రెండోసారి ఈ అవకాశం కల్పించిన జిల్లా కమిటి వారికి పేరుపేరునా ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. ఇటువంటి కార్యక్రమాలు రాబోయే రోజుల్లో మరెన్నో చేసి అందరితో అన్యోన్యంగా ఉంటూ ఆహర్నిశలు శ్రమిస్తారని ఆయన ఆనందాన్ని వ్యక్తం చేశారు.

## ఎమ్మెల్యే రాగమయి ప్రారంభోత్సవాలు, ఆశీర్వాదాలు



కల్లూరు, మే 20, (ప్రభాతవార్త)

సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ సోమవారం కల్లూరు మండలంలో పర్యటించి పలు శుభకార్యక్రమాల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా కల్లూరు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల పరిధిలోని రఘునాథ బంజర్ గ్రామ ఉప సర్పంచ్ ఖమ్మంపాటి లక్ష్మణరావు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి వారి అనుచరులతో ఎమ్మెల్యే రాగమయి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా



వారిని రాగమయి సాదరంగా ఆహ్వానించారు. అలాగే కల్లూరులో మెయిన్ రోడ్డులో షేక్ జమాల్‌పాషా షా షవర్మ గ్రిల్ హౌస్ నూతన షాప్‌ను రాగమయి ప్రారంభించారు. అలాగే మధిర రోడ్డులో బొడ్డు పుల్లయ్య, సత్యవతి కుమారుడు స్టాలిన్, కృపారాణి వివాహ వేడుకలో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు.




నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం

## కిరీటి ఆత్మహత్యకు కారణమైన విజిలెన్స్ అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలి



*కొత్తగూడెం, మే 20 - ప్రభాతవార్త:*

విజిలెన్స్ అధికారుల వేదిపులతోనే ఎస్ఈ కిరీటీ చనిపోయారని, అందుకు కారకులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని బీఎంఎస్ నాయకులు డిమాండ్ చేశారు. కొత్తగూడెంలోని బీఎంఎస్ భవన్‌లో జరిగిన కార్పొరేట్ బీఎంఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఏబీకేఎంఎస్ కార్యదర్శి, జేబీసీసీఐ మెంబర్, సీపీఆర్ఎంఎస్ మెంబర్ మాధవ్‌నాయక్ పాల్గొని మాట్లాడారు. ఎస్టీపీపీలో ఆపరేషన్ అండ్ మెయింటినెన్స్‌లో ఎస్ఈగా పనిచేస్తున్న కిరీటీ ఆత్మహత్య చేసుకోవడం చాలా బాధాకరమని అన్నారు. విజిలెన్స్ డిపార్ట్‌మెంట్‌లో అవినీతిపై వృత్తిపరమైన దర్యాప్తు చేయాలి కానీ అమాయక ఉద్యోగులను వేదించడం సరికాదని అన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్ పవన్‌కుమార్, జీవీ కృష్ణారెడ్డి, మొగిలిపాక రవి, ఊట్ల గణేష్, ఎం.శ్రీనివాస్, రాంసింగ్, సుందర్, వెంకటేశ్వరరావు, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## బిజేపి ఎమ్మెల్సీ అభ్యర్ధి ప్రేమేందర్‌రెడ్డిని గెలిపించండి



*నేలకొండపల్లి, మే 20 ప్రభాతవార్త:*

నల్గొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో బిజేపి అభ్యర్ధి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డికి మెదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని బిజేపి పాలేరు నియోజకవర్గం ఇంచార్జ్ గిరిమల శ్రీనివాస్ వెల్లడించారు. సోమవారం నేలకొండపల్లి లోని మండల బిజేపి కార్యాలయం నందు మండల బిజేపి కమిటీ సమావేశం మండల కమిటీ అధ్యక్షుడు మనె ్న కృష్ణారావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో మండల బిజేపి ప్రధాన కార్యదర్శి పాగర్తి సుధాకర్, బిజేపి జిల్లా నాయకులు మేకల సంతోషరెడ్డి, కోటి హనుమంతరావు, బిజేపి యువమోర్చా జిల్లా అధ్యక్షుడు అనంతు ఉపేందర్‌గౌడ్, బిజేపి మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యవర్గసభ్యుడు షేక్.షరీఫుద్దీన్, మండల బిజేపి నాయకులు సూరేపల్లి జ్ఞానరత్నం, సయ్యద్ మోహినుద్దీన్, చల్లగొండ నర్సింహరావు, తంగెళ్ళ సతీష్, మన్నె రాధాకృష్ణ, గిరి, మల్లిఖార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## కిషన్ రెడ్డిని కలిసిన కంతుల శంకర్



*ఆలేరు, ప్రభాతవార్త:*

కేంద్ర మంత్రి తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డిని ఆలేరు పట్టణ కేంద్రానికి చెందిన బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు కంతుల శంకర్ ఆదివారం నాంపల్లి హైదరాబాద్ బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఎమ్మెల్సీ ఎన్నికల సన్నహాక సమావేశం భాగంగా కిషన్ రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా ఆలేరు నియోజకవర్గంలో ఎమ్మెల్సీ పట్టభద్రులు ఓటర్ల ప్రక్రియ వివరాలు అడిగి తెలుసుకుని బీజేపీ అభ్యర్ధి గుజ్జల హేమేందర్ రెడ్డి పట్టా బద్రులంతా మొదటి ప్రాధాన్యత ఓటు వేసి శాసన మండలికి పంపించేందుకు కృషి చేయాలని యువ మోర్చా కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారని తెలిపారు.

## గ్రామీణ వైద్యుని కుటుంబానికి రూ.10 వేలు ఆర్థిక సహాయం



*కామేపల్లి, మే 20 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం తాళ్లగూడెం గ్రామీణ వైద్యుడు రచ్చ అప్పారావు మాతృమూర్తి రచ్చ నాగమ్మ ఇటీవల మృతి చెందింది. సోమవారం పింజరమడుగు గ్రామంలో నిర్వహించిన నాగమ్మ దశదిన కార్యక్రమం సందర్భంగా ఆయనకు గ్రామీణ వైద్యుల సహాయక సంఘం ఆధ్వర్యంలో రూ.10 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం మండల అధ్యక్షుడు బి.నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి లేతాకుల మహబూబ్‌రెడ్డి, జిల్లా నాయకులు దారా సుందర్‌రావు మాట్లాడుతూ సంఘంలోని సభ్యులకు ఎలాంటి సమస్యలు వచ్చినా సంఘం అన్ని వేళలా అండగా ఉంటుందని అన్నారు. సంఘ సభ్యుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు జి.రమేష్, జి.ఉపేందర్, వెంకన్న, నరసిహారావు, లక్ష్మణచారి, అమృతరావు, రమేష్, వెంకటేశ్వర్లు, రాంబాబు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## కామేపల్లిలో వైభవంగా వార్షికోత్సవ వేడుకలు

*కామేపల్లి, మే 20 ప్రభాతవార్త:*





కామేపల్లి లో గ్రామ దేవత ముత్యాలమ్మ తల్లి దేవాలయం 10వ, వార్షికోత్సవంను సోమవారం అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా కామేపల్లి పెద్ద చెరువు కట్ట దగ్గర ఉన్న గంగమ్మ తల్లి ఇతర దేవతలకు కూడా పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలో గల ముత్యాలమ్మ దేవాలయంలో అమ్మవారికి పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు. సాంప్రదాయ బద్ధంగా ప్రత్యేకంగా అలంకరించి పూజలు జరిపారు. గ్రామం సుభిక్షంగా ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని మొక్కలు చెల్లించారు. ఈ కార్యక్రమంలో పూజారి సాంబశివరావు, నిర్వాహకులు మహంకాళి రామ నర్సయ్య గుప్తా, నాగు బండి హనుమంతరావు, కేశగాని నాగ య్య, కేశగాని తిరుపతిరావు, వెంకయ్య, రాము, తోట రాము, గాదె సత్యం, రమేష్, కోటగిరి రాము, భక్తులు, గ్రామస్తులు, మహిళలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ వైర్లు తెగిపడి వరిగడ్డి వాము దగ్ధం



*కామేపల్లి, మే 20 ప్రభాతవార్త:*

విద్యుత్ వైర్లు తెగి పడి వరిగడ్డి వాము దగ్ధమైన సంఘటన కామేపల్లి మండలం మద్దిగూడెం లో సోమవారం చోటు చేసుకుంది. అందుకు సంబంధించిన వివరములు స్థానికుల కథనం మేరకు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన బత్తుల సమన్ పాడి పరిశ్రమ నిర్వహిస్తున్నాడు. గేదెల మేత నిమిత్తం లక్ష రూపాయలు ఖర్చు చేసి 1000 కట్టల వరిగడ్డిని నిల్వ చేశాడు. వరి గడ్డి వాము సమీపంలో విద్యుత్ తీగలపై కోతులు ఆటాడుతుండగా విద్యుత్ తీగలు తెగి పడడంతో నిప్పురవ్వులు గడ్డివాము పై పడడంతో మంటలు చేలరేగి వాము దగ్ధమైంది. బాధితుడు సమాచారం మేరకు అగ్నిమాపక అధికారులు సంఘటన స్థలానికి చేరుకొని మంటలను ఆర్పివేశారు. అప్పటికే గడ్డి కాలిపోయింది. నష్ట పరిహారం చెల్లించి ఆదుకోవాలని బాధిత రైతు సుమన్ కుటుంబీకులు కోరుతున్నారు.

## అర్హతకు మించి ఆర్ఎంపిలు వైద్య సేవలు అందించవద్దు

### -జిల్లా వైద్యశాఖ ఏడి ప్రసాద్ వెల్లడి



*నేలకొండపల్లి, మే 20 ప్రభాతవార్త:*

అర్హతకు మించి ఆర్ఎంపిలు వైద్య సేవలు అందించవద్దని జిల్లా వైద్యశాఖ అసిస్టెంట్ డైరక్టర్ ప్రసాద్, డ్రగ్ ఇన్స్‌పెక్టర్ దేవేందరరెడ్డి వెల్లడించారు. జిల్లా వైద్యశాఖ అధికారి ఆధేశాల మేరకు సోమవారం నేలకొండపల్లి లోని తానీషా హస్పిటల్ , ఆదర్శ హస్పిటల్‌ను వారు ఆకస్మికంగా తనిఖీ చేసారు. హైవర్ డ్రగ్స్, ఇన్‌పేషెంట్స్ బెడ్స్, పర్మీషన్‌లేని ల్యాబ్‌లు ఉండకూడదని వారు చెప్పారు. ఆర్ఎంపిలు నర్సింగ్ హోమ్ బోర్డులు, సూచిక బోర్డులు, క్లీనిక్ బోర్డులు ఏర్పాటు చేయకూడదని వారు చెప్పారు. కేవలం ప్రధమ చికిత్సా కేంద్రం అని మాత్రమే బోర్డు పెట్టుకోవాలని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ ఆర్.శ్రావణ్‌కుమార్, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## గొర్రెల పెంపకం దారుల కుటుంబాలకు నష్టపరిహారం ప్రకటించాలి



*కామేపల్లి, మే 20 ప్రభాతవార్త :*

నాలుగు రోజుల కింద కలుపు మందు చల్లిన చేనులో మేత కోసం వెళ్ళిన 200 గొర్రెలు తిని మృత్యువాత పడ్డాయని, దాదాపు రూ.30 లక్షల విలువగల జీవాలు కోల్పోయి కేవలం గొర్రెలవృత్తిపై ఆధారపడి జీవించే కుటుంబాలు వీధిలో పడ్డాయని ప్రభుత్వం వెంటనే అత్యవసర ఆర్థిక సాయం ప్రకటించి ఎక్స్‌గ్రేషియా మంజూరు చేసి ఆదుకోవాలని డిసిసిబి డైరెక్టర్, అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవాధ్యక్షులు మేకల మల్లి బాబు యాదవ్ డిమాండ్ చేశారు. సోమవారం మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ నాలుగు రోజుల క్రిందట తిరుమలాయపాలెం మండలం రాజారం గ్రామంలో పది రోజుల కింద పెసర చేనుకు కలుపు మందు కొట్టిన సంగతి తెలియక గొర్రె మేయడం వలన వలన 200 గొర్రెలు మృత్యువాత పడి, 300 గొర్రెలు అస్వస్థకు గురయ్యాయని, ప్రభుత్వం తక్షణమే ఆర్థిక సాయం అందించాలని డిమాండ్ చేశారు. ఈ విషయాన్ని డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిల దృష్టికి తీసుకువెళ్లి పరిహారం వచ్చే విధంగా ఆ కుటుంబాలకు న్యాయం జరిగేలా చూస్తామని యాదవ్ హామీ ఇచ్చారు. గతంలో సిఎం వైయస్ ప్రతి గొర్రెకు ప్రభుత్వం ఉచితంగా ఇన్సూరెన్స్ చేయించే వారిని, ఆ పథకం అమల్లో ఉన్నట్లయితే గొర్రెల పెంపకం దారుల జీవితాల్లో వెలుగులుగా ఉండేవని, ఆ పథకాన్ని మళ్లీ పునరుద్ధరించి ప్రతి గొర్రెకు ఉచితంగా బీమా సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనగం కోటేశ్వరరావు, అయిలూరి వెంకటేశ్వర రెడ్డి, నూకల సైదులు చల్లగుండ కృష్ణయ్య, నిమ్మల పుల్లారావు, బోబోలా లక్ష్మణరావు, పుల్లారావు, కోరం జానకిరామ్ పాల్గొన్నారు.

# పాలేరు ప్రజల రుణం తీర్చుకుంటా

## -మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



నేలకొండపల్లి, మే 20 ప్రభాతవార్త:

పాలేరు అసెంబ్లీ నియోజకవర్గం తనకు సొంత ఊరు లాంటిదని, అన్ని గ్రామాలలో అభివృద్ధి పనులు చేపట్టి ప్రజల రుణం తీర్చుకుంటానని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. ప్రజల దీవెనలతో గత అసెంబ్లీ ఎన్నికలలో మంచి విజయాన్ని అందించారని, తాను రాష్ట్ర మంత్రిని అయ్యానని ఆయన చెప్పారు. ప్రజల చెంతకే మీశీనన్న కార్యక్రమంలో భాగంగా సోమవారం గువ్వలగూడెం, ముజ్జుగూడెం, అనాసాగరం, సదాశివపురం, పాతకొత్తూరు, నాచేపల్లి గ్రామాలలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో ప్రజల నుంచి పలు సమస్యలను తెలుసుకున్నారు. వివిధ సమస్యల పై అనేక ధరఖాస్తులు స్వీకరించారు. ఆయా గ్రామాలలో జరిగిన సభలలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఎన్నికలకోడ్ ముగిసిన అనంతరం గ్రామాలలో అభివృద్ధి పనులను జరిపేందుకు తగిన చర్యలు చేపడతానని ఆయన చెప్పారు. అర్హులైన పేదలందరికి ఇందిరమ్మ పక్కా ఇళ్ళను మంజూర్ చేస్తానని ఆయన చెప్పారు. తెల్లరేషన్ కార్డులు అందచేస్తామని ఆయన అన్నారు. గ్రామాలలో నీటియద్దడి రాకుండా యుద్ధ ప్రాతిపతిపదికన చర్యలు చేపడతామని ఆయన అన్నారు. ముఖ్యంగా గ్రామాలలో తాగునీటి సమస్య రాకుండా పనులు చేయిస్తామని ఆయన చెప్పారు. ప్రజలకు సత్వరమే సేవలు చేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని ఆయన అన్నారు. ప్రభుత్వ పథకాల అమలులో రాజీ పడకుండా ముందుకు వెళతామని ఆయన చెప్పారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పేదల గూడు, గోడును పట్టించుకోలేదని ఆయన విమర్శించారు. ప్రస్తుత ఇందిరమ్మ రాజ్యంలో పైరవీలకు తావులేకుండా అర్హులందరికి గృహాలు కట్టించి ఇస్తామని ఆయన చెప్పారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో మాదిరిగా కక్షపూరిత రాజకీయులు ఉండవని ఆయన చెప్పారు. పాలేరు నియోజకవర్గంలో పేదలు అందరూ పక్కా ఇళ్ళల్లోనే ఉండాలన్నదే తన లక్ష్యమని ఆయన అన్నారు. తాను ఎప్పుడు ప్రజలలోనే ఉంటానని, వారే తన బలమని ఆయన చెప్పారు. ఎన్నికలు ఉన్నా లేకపోయినా జనం బాగోగులు తెలుసుకుంటానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిసిసిబి మాజీ చైర్మన్ మువ్వా విజయబాబు, జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బొడ్డు బొందయ్య, కాంగ్రెస్ సేవాదళ్ పాలేరుచ నియోజకవర్గం కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు, జిల్లా కాంగ్రెస్ నాయకులు తుళ్ళూరి బ్రహ్మయ్య, నెల్లూరి భద్రయ్య, శాఖమూరి రమేష్, వెన్నపూసల సీతారాములు, కొడాలి గోవిందరావు, మండల కాంగ్రెస్ నాయకులు వంగవీటి నాగేశ్వరరావు, చెరువు స్వర్ణ, రాయపూడి నవీన్, మామిడి వెంకన్న, వేగినాటి లక్ష్మీనర్సయ్య, కడియాల శ్రీనివాసరావు, కడియాల నరేష్, జెర్రిపోతుల సత్యనారాయణ, నల్లాని మల్లిఖార్జునరావు, మేళ్ళచెరువు నాగేశ్వరరావు, జెర్రిపోతుల అంజనీ, కొమ్మూరి నరేష్, చిలకబత్తిన వీరబాబు, మండల సిపిఐ కార్యదర్శి కర్నాటి భానుప్రసాదు, నాయకులు గండికోట సుబ్రమణ్యం, మారిశెట్టి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాధాన్యత ఓటింగ్‌పై అవగాహన అవసరం




## కలెక్టర్ ప్రియాంక ఆల

కొత్తగూడెం కలెక్టరేట్, మే20 - ప్రభాతవార్త:

శాసనమండలి (ఎమ్మెల్సీ) ఎన్నికలో ప్రాధాన్యత ఓటింగ్ పట్ల అవగాహనను పెంచుకోవాలని, విషయ పరిజ్ఞాన అవసరతను ఎన్నికల సిబ్బంది గుర్తించాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశమందిరంలో వరంగల్, ఖమ్మం, నల్గొండ ఎమ్మెల్సీ ఉప ఎన్నిక నిర్వహణపై ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతు ఎమ్మెల్సీ ఎన్నిక ప్రక్రియ, మార్గదర్శకాలపై ఎన్నికల సిబ్బంది పూర్తిస్థాయి అవగాహనను ఏర్పరుచుకోవాలన్నారు. ఈనెల 27న ఎమ్మెల్సీ ఉప ఎన్నికను నిర్వహిస్తున్న దృష్ట్యా 26న కొత్తగూడెం ఎస్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తున్నామని, 27న అక్కడే రిసెప్షన్ ఉంటుందని తెలిపారు. సాధారణ ఎన్నికలకు భిన్నంగా ఎమ్మెల్సీ ఎన్నికలో ప్రాధాన్యత క్రమ (ఆర్డర్ ఆఫ్ ప్రయారిటీ) పద్ధతిలో నంబర్‌ను వినియోగించి ఓటును వేయాల్సి ఉంటుందన్నారు. పోలింగ్ కేంద్రంలో ఇచ్చే వైలెట్ కలర్ స్కెచ్ పెన్‌ను మాత్రమే దీనికి వినియోగించాలని, బ్యాలెట్ పేపర్‌పై ఏవిధమైన ఇతర విషయాలను ప్రస్తావించకూడదన్నారు. బ్యాలెట్ పేపర్‌ను బాక్స్‌లో వేసే సమయంలో ముందు నిలువుగా తరువాత అడ్డంగా మడతపెట్టిన వేయాలన్నారు. ఓటరు గోప్యతకు తగిన ఏర్పాట్లు చేయాలన్నారు.

ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బంది పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకోవాలన్నారు. ఎన్నికల సిబ్బంది ఫామ్ 12ని వినియోగించుకొని ఐడీఓసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఓటరు ఫెసిలిటేషన్ సెంటర్‌లో ఓటుహక్కును వినియోగించుకోవడానికి అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. అందరూ ఓటుహక్కును వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటి కలెక్టర్ సుమ, ఎన్నికల సూపరింటెండెంట్ దారా ప్రసాద్, ట్రైనింగ్ నోడల్ అధికారి అలీమ్ డీఎల్ఎంటీ పూసపాటి సాయికృష్ణ, కిరణ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# పోలీసులకు, మావోలకు మధ్య ఎదురుకాల్పులు

## -సీఆర్పీఎఫ్ జవాన్ మృతి, మరో జవాన్‌కు తీవ్రగాయాలు

## -కొమ్మా పోలీసు స్టేషన్ పరిధిలో ఘటన

చర్ల, ప్రభాతవార్త :

ఛత్తీస్‌ఘడ్-ఒడిస్సా సరిహద్దు ప్రాంతంలోని కొమ్మా పోలీసు స్టేషన్ పరిధిలోని సునా బేడా అటవీ ప్రాంతంలో ఆదివారం రాత్రి సెర్చ్ ఆపరేషన్ కోసం బలగాలు బయలు దేరగా మావోయిస్టులు తారస పడడంతో మావోలకు మధ్య బలగాలకు మధ్య బీకల ఎదురుకాల్పులు జరిగాయి. ఈ కాల్పుల్లో సీఆర్పిఎఫ్ జవాన్ ఒకరు మృతిచెందగా, ఒడిశాలోని సుప్పాడ జిల్లా స్పెషల్ ఆపరేషన్ గ్రూప్‌కు చెందిన ప్రకాష్ సాయి అనే మరొక జవాన్‌కు బుల్లెట్ గాయమై అతని మెడలో ఇరుకుపోయింది. ప్రాణాపాయ స్థితిలో ఉన్న గాయపడిన జవాన్‌ను తోటి జవాన్‌లు జిల్లా ఆసుపత్రికి తరలించగా .. రాత్రి నుంచి ప్రారంభమైన ఎదురు కాల్పులు ఇప్పటికి కొనసాగు తున్నట్లు సమాచారం. మరింత ప్రాణ నష్టం జరిగే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తుంది.



# వర్షాకాలంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి

## -నగర మేయర్ పునుకొల్లు నీరజ

కార్పొరేషన్, మే 20, ప్రభాతవార్త:



వర్షాకాలపు ముందస్తు చర్యలు చేపట్టేందుకు ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పునుకొల్లు నీరజ అధికారులకు పలు సూచనలు చేశారు. రాబోయే వర్షాకాలంను దృష్ట్యా నగరంలోని నివాస ప్రాంతంలో ఖాళీగా వున్న స్థలాలను యాజమానులు వారి సొంత ఖర్చులతో శుభ్రం చేయించుకోవాలని, ఇరుగు పొరుగు నివసించే వారికి ఇబ్బంది కలగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, లేని యెడల మున్సిపల్ కార్పొరేషన్ తగు చర్యలు చేపడతారని అన్నారు. వర్షాకాలంలో ఎలాంటి ఇబ్బందులు నగర ప్రజలకు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని గత సంవత్సరం మాదిరిగానే ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించి నాలాల్లో పేరుకుపోయిన చెత్తను ఫీల్డు తొలగించాలని అధికారులకు సూచనలు చేశారు. అసంతృప్తిగా మిగిలిపోయిన డ్రైనేజి నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు పలు సూచనలు చేశారు. లోతట్టు ప్రాంతాల్లో నివసించే ప్రజలకు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా నాలాలోని పేరుకుపోయిన గుర్రపుడెక్క చెత్తను తొలగించుటకు టెండర్లు పిలిచి పూడికతీత పనులను చేపట్టాలని సూచించారు. భారీ వర్షాలు వరదలు కారణంగా నగర వాసులకు ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా ముందస్తుగా ప్రణాళికను ఏర్పాటు చేసుకొని డిఆర్ఫ్ బృందాలను అన్ని వేళలా అప్రమత్తంగా ఉండాలని వారన్నారు. వర్షాకాలం సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చికెన్ గున్యా, డెంగ్యూ, మలేరియా వంటి వ్యాదుల బారీన పడకుండా చైతన్యవంతం చేస్తూ స్థానికులకు పలు సూచనలు చేశారు. పూలకుండీలలో పూలకుండి ప్లేట్లులో నీరు నిల్వలేకుండా, కూలర్‌లు, పాత సామాన్లు చూసుకోవాలని, నిల్వ ఉన్న నీటిలో లార్వాను గుర్తించి అంతం చేయాలని, విష జ్వరాల బారినపడకుండా మన చుట్టూ ఉన్న పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. వీదుల్లో వున్నా కార్మికులు తప్పనిసరిగా యూనిఫామ్ ధరించి ఉండాలి. రక్షణ కవచాలను వాడాలని అన్నారు. కార్మికులు పనితీరు, జవాన్ల పర్యవేక్షణ తప్పనిసరిగా ఉండాలన్నారు. ఫాగింగ్ అన్ని డివిజన్లలో జరుగుతుందా లేదా అని అడిగి తెలుసుకున్నారు, ఫాగింగ్ సాయంత్రం 5గంటల నుండి మొదలు పెట్టాలని వారంలో డివిజన్ అంత చూసుకోవాలని అన్నారు. అంతే కాకుండా ఫైర్, ఎలక్ట్రిసిటీ, రెవెన్యూ, పోలీస్‌శాఖల అధికారులతో సమావేశాలనే ఏర్పాటు చేయాలని సూచించారు.

# క్లాసిక్ జిమ్‌లో వర్కౌట్ చేసిన ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

కార్పొరేషన్, మే20, ప్రభాతవార్త:



నగరంలోని ఇల్లందు క్రాస్ రోడ్డులో క్లాసిక్ జిమ్‌లో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ సోమవారం వర్కౌట్స్ చేశారు. త్రీటౌన్‌లో మాజీ మంత్రి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పర్యటనలో పాల్గొనడం కోసం వచ్చిన ఆర్ఎస్పి వేకువ జామున జిమ్‌కు వెళ్లారు. ఈ సందర్భంగా జిమ్ చేస్తున్న వారితో సరదాగా ముచ్చటించారు. జిమ్ వాతావరణం బాగుందని అత్యాధునిక పరికరాలు అందుబాటులో ఉండటం మంచి విశేషం అన్నారు. ఇటువంటి సౌకర్యాలు కల్పించిన జిమ్ నిర్వహకులు మనోజ్‌కుమార్, నగీనాలకు అభినందనలు తెలిపారు.